



పోలింగ్ కేంద్రాల ఏర్పాట్లను పరిశీలిస్తున్న జిల్లా కలెక్టర్ సృజన, జిల్లా ఎస్పి కృష్ణకాంత్

టిడిపిలోకి గుమ్మనూరు జయరాం

- వైసిపికి, మంత్రి పదవికి రాజీనామా - ఆలూరు వైసిపికి ఎదురుదెబ్బ

ప్రజాశక్తి-కర్నూలు ప్రతినిధి

వైసిపికి, మంత్రి పదవికి గుమ్మనూరు జయరాం రాజీనామా చేశారు. గుంటూరు జిల్లా మంగళగిరిలో మంగళవారం టిడిపి నిర్వహించిన జయహో బిసి సదస్సులో చంద్రబాబు సమక్షంలో జయరాం టిడిపిలో చేరారు. ఆయనతో పాటు ఆయన అనుచరులు వైసిపిని వీడి టిడిపిలో చేరడంతో ఆలూరు వైసిపికి ఎదురుదెబ్బ తగిలింది. గుమ్మనూరు జయరాం 2001లో ఏదూరు టిడిపి ఎంపిటిసి అభ్యర్థిగా పోటీచేసి ఓటమి పాలయ్యారు. ఆయన 2005లో చిప్పగిరి మండల జడ్‌పిటిసిగా గెలుపొందారు. 2009 ఆంధ్రప్రదేశ్ అసెంబ్లీ ఎన్నికల్లో ప్రజారాజ్యం పార్టీ నుండి ఎమ్మెల్యేగా పోటీ చేసి ఓటమిపాలయ్యారు. జయరాం 2011లో వైసిపిలో చేరారు. 2014లో అసెంబ్లీ ఎన్నికల్లో ఆలూరు అసెంబ్లీ నియోజకవర్గం నుంచి వైసిపి తరపున పోటీ చేసి తొలిసారి ఎమ్మెల్యేగా గెలిచి అసెంబ్లీలోకి అడుగు పెట్టారు. 2019 అసెంబ్లీ ఎన్నికల్లో ఆలూరు అసెంబ్లీ నియోజకవర్గం నుండి వైసిపి అభ్యర్థిగా పోటీ చేసి రెండోసారి ఎమ్మెల్యేగా గెలిచి ఆంధ్రప్రదేశ్ కార్మిక, ఉపాధిశిక్షణ శాఖ మంత్రిగా పని చేశారు. వైసిపి అధిష్టానం చేపట్టిన నియోజకవర్గ సమన్వకర్తల మార్పుల్లో భాగంగా ఆలూరు నియోజకవర్గంలో సిట్టింగ్ మంత్రి గుమ్మనూరు జయరాంను కాదని ఆ స్థానంలో చిప్పగిరి జడ్‌పిటిసి బుసినే విరూపాక్షిని నియోజకవర్గ సమన్వయకర్తగా నియమించారు. గుమ్మనూరు జయరాంను కర్నూలు ఎంపి అభ్యర్థిగా ప్రకటించారు. తాను ఎంపి అభ్యర్థిగా పోటీ చేయనని, ఆలూరు నుంచే పోటీచేయాలని భావిస్తున్నట్లు జయరాం వైసిపి అధిష్టానంతో తేల్చి చెప్పారు. గుమ్మనూరు జయరాం వైసిపి అధిష్టానానికి దూరంగా ఉంటూ వచ్చారు. అధిష్టానం పలు సార్లు ప్రయత్నించినా జయరాం అందుబాటులోకి రాలేదు. దాంతో కర్నూలు ఎంపి అభ్యర్థిగా కర్నూలు నగరపాలక సంస్థ మేయర్ బివై.రామయ్యను ఖరారు చేశారు. తరువాత గుమ్మనూరు జయరాం నుంచి ముఖ్యమంత్రి వైఎస్.జగన్ మోహన్ రెడ్డి అమరావతికి పిలిపించి మాట్లాడారు. తరువాత గత నెల 15న ఎమ్మిగనూరు ఎమ్మెల్యే చెన్నకేశవరెడ్డి మనవడి వివాహానికి ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి హాజరైన సమయంలో గుమ్మనూరు జయరాం కూడా హాజరయ్యారు. దాంతో జయరాం వైసిపిలో కొనసాగుతున్నారని చర్చ సాగింది. మళ్లీ ఆయన వైసిపిని వీడేందుకు సిద్ధం అయినట్లు వార్తలు వచ్చాయి. ఆలూరు నియోజకవర్గ సమన్వయకర్తగా విరూపాక్షిని నియమించినప్పటి నుంచి జయరాం వైసిపి పట్ల అసంతృప్తితోనే ఉన్నారు. ఆయన వర్గంలోనూ తీవ్ర అసంతృప్తి వ్యక్తం అవుతోంది. గుమ్మనూరు జయరాం సోదరుడు గుమ్మనూరు నారాయణ వైసిపికి, ఆలూరు మార్కెట్ యార్డు ఛైర్మన్ పదవికి ఇటీవల రాజీనామా చేశారు. దేవనకొండ మండల వైసిపి కన్వీనర్ కప్పట్రాళ్ల మల్లికార్జున, జడ్‌పిటిసి రామకృష్ణ వైసిపికి రాజీమానా చేశారు. దీంతో ఆలూరు నియోజకవర్గంలో వైసిపికి ఎదరుదెబ్బ తగిలింది.



చంద్రబాబు సమక్షంలో టిడిపిలోకి చేరుతున్న గుమ్మనూరు జయరాం

గుంతకల్ నుంచి పోటీ...

అనంతపురం జిల్లా గుంతకల్ నుంచి పోటీ చేయడానికి తాను సుముఖంగా ఉన్నానని గుమ్మనూరు జయరావం వెల్లడించారు. విజయవాడలో ఆయన విలేకరులతో మాట్లాడుతూ తన రాజీనామా విషయాన్ని వెల్లడించారు. 12 ఏళ్ల నుంచి వైసిపి జెండా మోశానన్నారు. రెండు సార్లు ఎమ్మెల్యేగా ఉన్నానని, మంత్రిగా కూడా చేశానని తెలిపారు. ఆలూరు ప్రజల మనోభావాలకు అనుగుణంగా వైసిపిని వీడుతున్నానన్నారు. ఆలూరు నియోజకవర్గంలోనే ఉండాలని కోరుకున్నానని, ఎంపీ పదవి వద్దన్నానని తెలిపారు. తమ నియోజకవర్గం ప్రజలు కూడా అక్కడే ఉండాలని కోరుకుంటున్నారని అన్నారు. తన సొంతూరు గుంతకల్ దగ్గర్లోనే ఉందని, కాబట్టి తాను గుంతకల్ నుంచి పోటీ చేయాలని భావిస్తున్నానన్నారు. కర్ణాటకలో తన సోదరుడు మంత్రిగా ఉన్నారంతేనని, తానేమీ కాంగ్రెస్ పార్టీతో టచ్‌లో లేనని తెలిపారు. సీఎం జగన్ నా.. నా.. అంటున్నారని, కానీ ఉమ్మడి కర్నూలు జిల్లాలో బిసిలకు న్యాయం జరగలేదన్నారు. బోయను, ఎస్సీని, ముస్లింలను తీసేశారన్నారు. జగన్‌ను ఓ దేవుడిగానే చూశానని, 2022 తర్వాత జగన్ విగ్రహంగా మారారని, ఆ విగ్రహానికి సజ్జల, ధనుంజయ్ రెడ్డిలు పూజారులని, పూజారులు వాళ్ల కొడుకులకే న్యాయం చేస్తున్నారు కానీ భక్తులకు న్యాయం చేయడం లేదని తెలిపారు.

ఇవిఎంలను సకాలంలో పోలింగ్ కేంద్రాలకు చేర్చాలి : కలెక్టర్

ప్రజాశక్తి - మంత్రాలయం

ఎన్నికలు సమీపిస్తున్న తరుణంలో బాధ్యతలు అప్పగించిన సిబ్బంది ఎన్నికల సామగ్రి స్ట్రాంగ్ రూముల నుండి పోలింగ్ కేంద్రాలకు సరైన సమయానికి ఇబ్బందులు లేకుండా చేర్చాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ జి.సృజన ఆదేశించారు. మంగళవారం మంత్రాలయం శ్రీ పరిమళ పాఠశాలలో ఎన్నికల సామగ్రి స్ట్రాంగ్ రూములను పరిశీలించారు. ఆమె మాట్లాడుతూ ఎన్నికల సంఘం నుండి త్వరలో ఎన్నికల నోటిఫికేషన్ విడుదల అవుతున్న నేపథ్యం లో స్ట్రాంగ్ రూముల నుండి ఎన్నికల సామగ్రిని చేర్చే విధంగా చర్యలు చేపట్టాలని అధికారులను ఆదేశించారు. దీనికి సంబంధించిన ఏర్పాట్లు చేయాలని సూచించారు. కలెక్టర్‌తోపాటు ఎస్‌పి జి.కృష్ణకాంత్, ఎమ్మిగనూరు డిఎస్‌పి సీతారామయ్య, ఆదోని సబ్ కలెక్టర్ శివ్ నారాయణ్ శర్మ, స్పెషల్ బ్రాంచ్ సిఐ శ్రీనివాస రెడ్డి, మంత్రాలయం సిఐ ఉన్నారు.

ఆదోని : ఆదోని ఆర్ట్స్ కాలేజీ, నేషనల్ స్కూలు, కిడ్డీస్ స్కూలు పలు పోలింగ్ కేంద్రాలను జిల్లా కలెక్టర్ డాక్టర్ జి.సృజన, ఎస్‌పి జి.కృష్ణకాంత్, ఆదోని సబ్ కలెక్టర్ శివ్ నారాయణ్ శర్మతో కలిసి పరిశీలించారు. కలెక్టర్ మాట్లాడుతూ ఎన్నికల కమిషన్ నిబంధనల ప్రకారం పోలింగ్ కేంద్రాల్లో సిసి కెమెరాలు, ర్యాంప్, తాగునీరు, విద్యుత్, టాయిలెట్స్ పక్కాగా ఉండేవిధంగా చూసుకోవాలని సంబంధిత అధికారులను ఆదేశించారు.

సరిహద్దు చెక్‌పోస్టు వద్ద భద్రత కట్టుదిట్టం : ఎస్‌పి

మంత్రాలయం :సార్వత్రిక ఎన్నికలను దృష్టిలో పెట్టుకుని అంతర్ రాష్ట్ర సరిహద్దులో ఉన్న మంత్రాలయ మండల పరిధిలోని మాధవరం పోలీసు స్టేషన్ పరిధిలోని మాధవరం చెక్ పోస్టు (కర్ణాటక బార్డర్) వద్ద అక్రమ రవాణా నియంత్రణకు భద్రతను కట్టుదిట్టం చేయాలని జిల్లా ఎస్‌పి జి.కృష్ణకాంత్ ఆదేశించారు. మంగళవారం చెక్ పోస్టును ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భం గా ఆయన మాట్లాడుతూ సరిహద్దు ప్రాంతమైన కర్నాటక, తెలంగాణ రాష్ట్రాల నుండి డబ్బు, అక్రమ మద్యం రవాణా జరగకుండా కట్టడి చేయాలని సిబ్బందికి ఆదేశాలు జారీ చేశారు. చెక్‌పోస్టులో విధులు నిర్వహిస్తున్న పోలీసులు అక్రమ రవాణాపై నిఘాను పటిష్టం చేయాలన్నారు. వచ్చిన ప్రతి వాహనాన్ని తనిఖీలు చేయాలన్నారు. నిర్లక్ష్యం చేస్తే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. ఆయన వెంట ఎమ్మిగనూరు డిఎస్‌పి సీతారామయ్య, స్పెషల్ బ్రాంచ్ సిఐ శ్రీనివాస రెడ్డి, మంత్రాలయం సిఐ ఎరిషావలి, కోసిగి సిఐ ప్రసాద్, ఎస్‌ఐలు గోపినాథ్, కృష్ణమూర్తి ఇతర పోలీసు సిబ్బంది ఉన్నారు.



సరిహద్దు చెక్‌పోస్టు వద్ద ఏర్పాట్లను పరిశీలిస్తున్న ఎస్‌పి

సమన్వయంతో ముందుకు సాగుదాం: ఇంతియాజ్

- కర్నూలు వైసిపి నియోజకవర్గ కార్యాలయం ప్రారంభం

ప్రజాశక్తి-కర్నూలు క్రైమ్

గెలుపే లక్ష్యంగా అజెండా, జెండాతో వైసిపి నాయకులు, కార్యకర్తలు అందరూ ముందుకు సాగాలని ఆ పార్టీ కర్నూలు నియోజకవర్గ సమన్వయకర్త ఎఎండి ఇంతియాజ్ అన్నారు. మంగళవారం కర్నూలు నగరంలోని ఎస్‌కె. ఫంక్షన్‌హాలులో వైసిపి కర్నూలు నియోజకవర్గ నూతన పార్టీ కార్యాలయాన్ని వైసిపి రీజనల్ కోఆర్డినేటర్ పి.రామసుబ్బారెడ్డి, కర్నూలు ఎమ్మెల్యే ఎంఎ.హఫీజ్ ఖాన్, జిల్లా అధ్యక్షులు, కర్నూలు మేయర్ బివై రామయ్య, మాజీ ఎమ్మెల్యే ఎస్‌వి. మోహన్ రెడ్డి, వైసిపి రాష్ట్ర నాయకులు సురేంద్ర రెడ్డి, సిహెచ్ మద్దయ్య, పలువురు నాయకులతో కార్యాలయాన్ని ప్రారంభించారు. ఈసందర్భంగా స్థానికంగా ఏర్పాటుచేసిన సభను ఉద్దేశించి ఇంతియాజ్ మాట్లాడుతూ... ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి తనను గుర్తించి పార్టీలో చేర్చుకొని రాజకీయ అవకాశాలను గుర్తించి పార్టీలో చేర్చుకొని రాజకీయంగా సేవ చేసేందుకు అవకాశం కల్పించడం తన అదృష్టంగా భావిస్తున్నానన్నారు. కర్నూలు జిల్లాలో పుట్టినప్పటికి ఎన్నో ఏళ్లుగా కర్నూలు జిల్లాకు సేవలందించాలనే కోరిక తనలో ఉండేదన్నారు. ప్రభుత్వ నిబంధనలలో భాగంగా ఉన్నతాధికారిగా సేవలందించే అవకాశం తనకు లేకుండా పోయిందన్న వెలితి తనను వేధించేదన్నారు. ముఖ్యమంత్రి రాజకీయంగా జీవితంలో సుదీర్ఘకాలం పాటు సేవలు అందించే అవకాశం కల్పించారన్నారు. పార్టీలో భేదాభిప్రాయాలు లేకుండా అందరూ కలిసికట్టుగా పనిచేయాలని అన్నారు. మన జెండా అజెండా ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి అని అన్నారు. రాయలసీమ రీజినల్ కో ఆర్డినేటర్ పొన్నం రామసుబ్బారెడ్డి మాట్లాడుతూ నాడు వాలంటీర్ల వ్యవస్థ పై విమర్శించారు. నేడు దాన్ని కొనసాగిస్తామంటున్నారని, బాబు వేస్తే జాబ్ గ్యారంటీ అని చివరికి చేతులెత్తేశారన్నారు. ముఖ్యమంత్రి ఆశయాలను తుచ తప్పకుండా అమలు చేసిన వ్యక్తి ఇంతియాజ్ అని అన్నారు. పార్టీ కోసం ఆయన తన పదవిని త్యాగం చేశారన్నారు. 50 వేల మెజారిటీతో ఇంతియాజ్‌ను గెలిపించుకోవాలని అన్నారు. ఎమ్మెల్యే హఫీజ్ ఖాన్ మాట్లాడుతూ... పిల్లకాలువ నుంచి సముద్రంలా వైసిపి తయారైందని అన్నారు. ప్రతి కార్యకర్తకూ న్యాయం జరిగేలా జగన్మోహన్ రెడ్డి చూస్తారన్నారు. కలిసికట్టుగా పనిచేస్తే సైకిల్ గాలి తుస్సుమంటుందని ఎద్దేవా చేశారు. ఎన్నికల గ్రౌండ్ లో అన్ని విభాగాలను సిద్ధం చేశామని, గెలుపు తథ్యం అని అన్నారు. గ్రూపు రాజకీయాలు వదిలి ఐక్యంగా పని చేయాలని అన్నారు. ఇంతియాజ్‌ను మైనారిటీ మినిస్టర్‌గా చూసే అవకాశం స్పష్టంగా కనిపిస్తోందన్నారు. మేయర్ బి వై రామయ్య మాట్లాడుతూ..నరరూప రాక్షసుడు చంద్రబాబు అన్నారు. నగరాన్ని అన్నివిధాల అభివృద్ధి చేశామన్నారు. రాబోయే ఎన్నికల్లో అన్ని స్థానాలు మావేనని అన్నారు. మాజీ ఎమ్మెల్యే ఎస్వీ మోహన్ రెడ్డి మాట్లాడుతూ ఇంతియాజ్ గెలుపుతో హ్యాట్రిక్ విజయాన్ని సాధిస్తామన్నారు. కార్యక్రమంలో వైసిపి నగర అధ్యక్షురాలు సిట్ర సత్యనారాయణమ్మ, డిప్యూటీ మేయర్ సిద్ధారెడ్డి రేణుక, పలువురు కార్పొరేటర్లు పాల్గొన్నారు.



మాట్లాతున్న కర్నూలు నియోజకవర్గ సమన్వయకర్త ఎఎండి ఇంతియాజ్

ఉపాధి పనుల దగ్గర సౌకర్యాలు కల్పించాలి

వ్యకాసం డిమాండ్

ప్రజాశక్తి-గూడూరు

వ్యవసాయ కూలీలకు పనుల దగ్గర నీడ వసతి కల్పించి మజ్జిగ పంపిణీ చేయాలని ఆంధ్ర ప్రదేశ్ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షులు కె.వెంకటరాముడు డిమాండ్ చేశారు. మంగళవారం గూడూరు మండలం గుడిపాడు గ్రామంలో ఉపాధి పనులు జరుగుతున్న ప్రాంతానికి వెళ్లి ఎర్రటి ఎండలో పనులు చేస్తున్న కూలీల సమస్యలు, తెలుసుకొని వారితో మాట్లాడారు. జనరల్ బాడి సమావేశం ఏర్పాటు చేశారు. వ్యవసాయ కార్మిక సంఘం గ్రామ కమిటీని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా వెంకటరాముడు మాట్లాడుతూ మార్చి మొదటి వారంలోనే ఇంత ఎండలు వుంటే భవిష్యత్తులో ఎండలు పెరిగే అవకాశం ఉందన్నారు. ప్రభుత్వాలకు చిత్త శుద్ధి వుంటే పనుల దగ్గర నీడ వసతి కల్పించాలని, మజ్జిగ పంపిణీ చేయాలని అన్నారు. ప్రభుత్వాలు దున్న పోతు మీద వాన కురిసినట్టు వ్యవహరిస్తున్నాయని విమర్శించారు. ఉపాధి హామీ చట్టాన్ని కాపాడుకోడానికి అందరూ ఐక్యమత్యం కావాలన్నారు. 10 వారాల పెండింగ్ బిల్లులు వెంటనే చెల్లించాలని,100 రోజులు అయిపోయిన కుటుంబాలకు అదనంగా పనులు కల్పించి వలసలు ఆపాలని డిమాండ్ చేశారు. లేని యెడల వ్యవసాయ కూలీలను సమీకరించి పెద్ద ఎత్తున ఆందోళనలు చేపడతమని వారు హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో గ్రామ సంఘం అధ్యక్ష కార్యదర్శులు సి.పాపన్న, కె.లక్షి రెడ్డి, ఉపాధ్యక్షులు లక్ష్మన్న, సహాయకార్యదర్శి సోమన్న, కోశాధికారిగా కేశవరెడ్డి, సభ్యులు కళావతమ్మ, అయ్యమ్మ, సుంకులమ్మ, నారాయణ, శ్రీరాములు, రంగన్న, రాజశేఖరెడ్డి, ఎఫ్.ఎ.ఆదికేశవులు, టిఎ.అరుణకుమారి కూలీలు పాల్గొన్నారు.



ఉపాధి కూలీలతో మాట్లాడుతున్న వ్యకాసం నాయకులు



ఆసరా చెక్కును అందజేస్తున్న ఎ.సతీష్, కోట్ల హర్షవర్ధన్‌రెడ్డి

పేదల పక్షపాతి జగన్ : సతీష్


ప్రజాశక్తి-కర్నూలు క్రైమ్ : ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి పేద ప్రజల పక్షపాతి అని కోడుమూరు నియోజకవర్గ సమన్వయకర్త ఆదిమూలం సతీష్ అన్నారు. మంగళవారం మండలం ఎంఆర్‌సి ఫంక్షన్ హాల్ నందు ఆసరా కార్యక్రమం ద్వారా ఆర్థిక సహాయంగా రూ. 8 కోట్ల 75 లక్షల చెక్కును మహిళల ఖాతాలకు జమ చేసే కార్యక్రమాన్ని మహిళా పొదుపు గ్రూపులతో నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథులుగా కోడుమూరు ఎమ్మెల్యే అభ్యర్థి ఆదిమూలపు సతీష్, కూడా చైర్మన్ కోట్ల హర్షవర్ధన్ రెడ్డి, కర్నూలు మండల ప్రజా పరిషత్ అధ్యక్షులు డి.వాసు వెంకటేశ్వరమ్మ ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. వారు మాట్లాడుతూ పేద ప్రజల ఆర్థిక సమస్యలను అంతమొందించే దిశగా ముఖ్యమంత్రి పని చేస్తున్నారన్నారు. మహిళలను ఆర్థికంగా, సామాజికంగా రాజకీయంగా ముందుకు తేవాలని కృషి చేస్తున్నారన్నారు. మళ్లీ వైసిపిని ప్రజలు ఆదరిస్తారని అన్నారు. కార్యక్రమంలో కర్నూలు మండల మాజీ మండల ఉపాధ్యక్షుడు డి.వాసు, కర్నూల్ మండల పంచలింగాల వైస్ ఎంపిపి నెహెమ్యా వైసిపి కన్వీనర్ మాబాష, జిసిఎస్ కర్నూలు మండల కన్వీనర్ సత్యం రెడ్డి, వ్యవసాయ మండల కన్వీనర్ పంచలింగాల వెంకటేశ్వర్ రెడ్డి, పాల్గొన్నారు.

మద్దికేర డిప్యూటీ తహాశీల్దార్లుగా గీత ప్రియదర్శిని, పరమేష్

ప్రజాశక్తి-మద్దికేర : మద్దికేర తహాశీల్దార్ ఆఫీసులో డిప్యూటీ తహాశీల్దార్‌గా గీతాప్రియదర్శిని, పరమేష్ సోమవారం బాధ్యతలు చేపట్టారు. గతంలో ఉన్న డిప్యూటీ తహాశీల్దార్ నాగరాజు తుగ్గలి మండలానికి బదిలీ అయినట్లు తెలిపారు. తహాశీల్దార్ రజాక్ వలిని మర్యాదపూర్వకంగా కలిశారు. వారు మాట్లాడుతూ రెవెన్యూ పరిధిలోని కార్యకలాపాలను సక్రమంగా నిర్వహిస్తామన్నారు. తహాశీల్దార్ నిర్ణయం మేరకు తమ వంతు కృషి చేస్తామన్నారు.

ఒహెచ్‌ఎస్‌ఆర్ ట్యాంక్ పైప్‌లైన్ ప్రారంభం

ప్రజాశక్తి-కర్నూలు హాస్పిటల్



పాణ్యం నియోజకవర్గ పరిధి కల్లూరు మండలం కొంగణపాడు గ్రామంలో నిర్మించిన ఒహెచ్ ఎస్‌ఆర్ ట్యాంక్, పైప్ లైన్‌ను ఎమ్మెల్యే కాటసాని రాంభూపాల్ రెడ్డి ప్రారంభించారు. అనంతరం సిసిరోడ్డు నిర్మాణానికి భూమి పూజ చేశారు. కార్యక్రమంలో కల్లూరు మండలంలోని కొంగనపాడు గ్రామంలోని పలువురు ప్రజా ప్రతినిధులు, వైసిపి నాయకులు, కార్యకర్తలు, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

దళితుల భూమిని కబ్జా నుండి కాపాడుకుందాం : సిపిఎం

- మునగాలపాడు దళితుల భూములను పరిశీలించిన సిపిఎం బృందం

ప్రజాశక్తి - కర్నూలు క్రైం : కర్నూలు నగరపాలక సంస్థ పరిధిలోకి కలిసిన మునగాలపాడు గ్రామ దళితుల విలువైన భూములను వినూత్నంగా అధికారులు కబ్జా చేస్తున్నారని సిపిఎం జిల్లా కార్యదర్శి డి.గౌస్ దేశాయి విమర్శించారు. మంగళవారం సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు పిఎస్.రాధాకృష్ణ, కెవి.నారాయణ, జిల్లా నాయకులు ఎం.రాజశేఖర్, మండల కార్యదర్శి హుస్సేనయ్య, కెవిపిఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి ఎండి.ఆనంద్ బాబు, డివైఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు డి.రాఘవేంద్ర తో కలిసి గౌస్ దేశాయి మునగాలపాడు దళితుల భూములను పరిశీలించారు. బాధిత దళిత రైతులతో ఆక్రమణ వివరాలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మునగాలపాడు గ్రామంలో కెసి కెనాల్ పక్కన 20 సర్వే నెంబర్ల పరిధిలో దళితులు వందేళ్లుగా సాగు చేసుకుంటున్న విలువైన భూమిపై కన్నుబడిన రాబందులు అధికార ముసుగులోనే కాజేస్తున్నారని విమర్శించారు. కర్నూలు నగర ప్రజల దాహార్తి తీర్చడం కోసం ఇప్పటికే 15 ఎకరాలు స్వాధీనం చేసుకొని సమ్మర్ స్టోరేజ్ ట్యాంక్ నిర్మించారన్నారు. ఆ భూముల పక్కనే ఫిల్మ్‌సిటీ పేరుతో అధికార పార్టీ నాయకులు అండదండలతో నిర్మిస్తున్న రియల్ ఎస్టేట్ భూములకు మరింత విలువ పెంచుకోవడం కోసం, దళితులు సాగు చేసుకుంటున్న భూములు గుంజుకొని బోటింగ్ షికారు ఏర్పాటు చేస్తామనడం అన్యాయమన్నారు. దళితుల భూములను దళితులకే దక్కేవరకు ఉద్యమిస్తామని హెచ్చరించారు.



- మునగాలపాడు దళితుల భూములను పరిశీలిస్తున్న సిపిఎం బృందం

కర్నూలును నిజమైన స్మార్ట్ సిటీ చేస్తా : టిజి.భరత్

ప్రజాశక్తి-కర్నూలు హాస్పిటల్

కర్నూలు నగరాన్ని నిజమైన స్మార్ట్ సిటీ చేస్తానని కర్నూలు నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ అభ్యర్థి టిజి. భరత్ అన్నారు. నగరంలోని 13వ వార్డు పరిధిలోని బంగారుపేట, విఠల్ నగర్ లో ఆయన భరోసా యాత్ర చేపట్టారు. ఇంటింటికి వెళ్లి ప్రజలను కలిసి పార్టీ సూపర్ 6 పథకాల మేనిఫెస్టోతో పాటు ఆయన స్వయంగా రూపొందించిన 6 గ్యారంటీల కరపత్రాలను అందించి వివరించారు. వచ్చే ఎన్నికల్లో తనకు ఓటు వేసి గెలిపించాలని ఆయన ప్రజలను కోరారు. ఈ సందర్భంగా ప్రజలు స్థానికంగా ఉన్న ఇళ్ల సమస్యలు, డ్రైనేజీ సమస్యలు, తాగునీటి సమస్యలు, విద్యుత్ సమస్యలను ఆయనతో మొరపెట్టుకున్నారు. అనంతరం టిజి.భరత్ మాట్లాడుతూ ఈ ప్రభుత్వంలో అన్ని సమస్యలే ఉన్నాయన్నారు. కర్నూలు నగరంలో ఏ వీధికి వెళ్లినా ప్రజలు ఏదో ఒక సమస్యను చెబుతూనే ఉన్నారని అన్నారు. నగరాన్ని నిజమైన స్మార్ట్ సిటీ తాను చేస్తానన్నారు.

అరుంధతి నగర్‌లో కాటసాని అనుచరుల వీరంగం

పైపులు పగలగొట్టి భయాందోళనలు సష్టించారు

మాజీ ఎమ్మెల్యే గౌరు చరితకు స్థానికుల ఫిర్యాదు

ప్రజాశక్తి-కర్నూలు హాస్పిటల్

అరుంధతి నగర్ సర్వేనెంబర్ 154లో ఇళ్లకు ఉన్న పైపులు పగుల గొట్టి ఎమ్మెల్యే కాటసాని రాంభూపాల్ రెడ్డి అనుచరుల వీరంగం సృష్టిస్తూ, భయాందోళనకు గురి చేస్తున్నారని బాధితులు పాణ్యం టిడిపి ఎమ్మెల్యే అభ్యర్థి గౌరు చరితారెడ్డి దృష్టికి తెచ్చారు. కల్లూరు అర్బన్ 20వ వార్డ్ అరుందతి నగర్‌లో గౌరు చరిత రెడ్డి మంగళవారం బాబు ష్యూరిటీ భవిష్యత్తు గ్యారంటీ కార్యక్రమం నిర్వహించారు. అందులో భాగంగా ఇంటింటికీ ప్రచారానికి తిరుగుతున్న నేపథ్యంలో ఆ కాలానీకి చెందిన స్థానికులు చరితమ్మతో మాట్లాడుతూ ఎమ్మెల్యే కాటసాని రాంభుపాల్ రెడ్డి అండదండలతో అతని అనుచరులు శివవరం మహేష్ రెడ్డి, 20వ వార్డు కార్పొరేటర్ నాగలక్ష్మి రెడ్డి, తాము కట్టుకున్న ఇల్లులు ఖాళీ చేయాలని, భయభ్రాంతులను గురి చేస్తూ, రాత్రి సమయాల్లో తమ అనుచరులను ఇంటి దగ్గరకు పంపించి ఈ స్థలాలు మాకు చెందినవని, ఇళ్ల ఉన్న పైపులు వాళ్ళ మనుషులతో పగుల గొట్టించారు. ఖాళీ చేయాలని దౌర్జన్యానికి పాల్పడుతున్నారని వాపోయారు. ఆ కాలనీలో కొన్ని భవనాలు నిర్మాణంలో ఉన్నప్పటికీ అక్కడికి వచ్చిన సచివాలయ ఉద్యోగి టౌన్‌ప్లానింగ్ ఆఫీసర్, నాకు నోటీసు వచ్చిందని, నిర్మాణం ఆపమనిపై అధికారులు ఆదేశాలు ఇచ్చారని తెలిపాడు. చరితమ్మ మాట్లాడుతూ ఆ ఉద్యోగిని నిలదీశారు, వాళ్ళకి కోర్టు ఇంజెక్షన్ ఆర్డర్ కాపీ ఉంది, వాళ్లకు అన్ని అనుమతులు ఉన్నా ఎలా అపమని ఆదేశిస్తారని ప్రశ్నించారు. స్థానికులతో చరితమ్మ మాట్లాడుతూ మేము నిన్ననే ఎమ్మెల్యే పైన అతని అనుచరుల పైన కలెక్టర్ దృష్టికి తీసుకెళ్ళామన్నారు. మీ సమస్యను కూడా అధికారుల దృష్టికి తీసుకెళ్లి నాయ్యం చేస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ యార్డ్ మాజీ చైర్మన్ కల్లూరు అర్బన్ కన్వీనర్ పెరుగు పురుషోత్తం, రెడ్డి తెలుగు యువత రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ప్రభాకర్ యాదవ్, నియోజకవర్గం వాణిజ్య విభాగం అధ్యక్షులు బ్రాహ్మణపల్లి నాగిరెడ్డి, అర్బన్ నాయకులు పల్లె రఘునాథ్ రెడ్డిపాల్గొన్నారు.



గౌరు చరితకు సమస్యలు తెలుపుతున్న స్థానికులు




కర్నూలు టౌన్ మోడల్ హైస్కూలులో ఐబిజిఎస్ బృందం

కర్నూలులో విద్యా ప్రమాణాలు భేష్

ఐబిజిఎస్ బృందం

ప్రజాశక్తి-కర్నూలు కలెక్టరేట్ : నాణ్యమైన విద్య, నైపుణ్యవంతమైన బోధన మెరుగైన ఫలితాలనిస్తుందని, అంతర్జాతీయ స్థాయి జ్ఞానానికి మార్గం సుగమం అవుతుందని ఐబిజిఎస్ ఇంటర్నేషనల్ వాషింగ్‌టన్ అమెరికా, ఎరిల్ బాలర్ ఐజిబియస్ లండన్ బృందం అభిప్రాయపడింది. మంగళవారం ఇంగ్లాండ్ అమెరికాకు చెందిన ఐబిజిఎస్ అధ్యయన బృందం అమెరికాకు చెందిన కో-ఆర్డినేటర్ వెండి గ్రీన్ ఎరిల్‌బాలర్‌లు అభిప్రాయపడ్డారు. కర్నూల్లోని డైట్ కళాశాల, ప్రభుత్వ ఉర్దూ , టౌన్ మోడల్ ఉన్నతపాఠశాలల్లో విద్యా ప్రమా ణాలను మంగళవారం ఈ బృందం సభ్యులు అధ్యయనం చేశారు. విద్యార్థుల్లో విద్యా ప్రమాణాలు, ఉపాధ్యాయుల నైపుణ్యాలను పరిశీ లించారు. సదరు పాఠశాలల్లో విద్యనభ్యసిస్తున్న విద్యార్థులతో ప్రత్యక్షంగా మాట్లాడి ఆయా పాఠ్యాంశాలపై సామర్థ్యాలను పరిశీలించారు. విషయనైపుణ్యాలపై విద్యార్థుల అవగాహన స్థాయిని విదేశీ బృందం అడిగి తెలుసు కుంది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వినూత్నమైన బోధనతో విద్యార్థుల విద్యాప్రగతికి నూతన విద్యావిధానం అమలుకు కర్నూలు జిల్లాను ఎంపిక చేస్తామన్నారు. ఇందులో మాతృభాష కూడా ఒక సబ్జెక్టుగా కొనసాగుతూ మిగతావన్నీ ఆంగ్లమాధ్యమంలో బోధిస్తు న్నారన్నారు. విదేశీ అధ్యయన బృందానికి జిల్లా పాఠశాలలను డిఇఒ కె.శామ్యూల్ , పాఠశాల విద్యాశాఖ అసిస్టెంట్ డైరెక్టర్ సామ్యూల్‌పాల్ చూపించి వారికి వివరించారు.



హెచ్‌ఎంల సమావేశంలో మాట్లాడుతున్న డిఇఒ శామ్యూల్

పదిలో 100శాతం ఉత్తీర్ణత సాదించాలి : డిఇఒ

ప్రజాశక్తి- సి బెళగల్: మండలంలో ఈ ఏడాది పదవతరగతి పరీక్షల్లో 100శాతం ఉత్తిర్ణత సాధించాలని డిఇఒ శామ్యూల్ సంబందించిన ఉపాధ్యాయులకు సూచించారు. మంగళవారం సిబెళగల్ మండలంలోని హెచ్‌ఎంలతో సమీక్షించి, ఆయా పాఠశాలలను తనిఖీ చేసి మాట్లాడారు. విద్యార్థులు ఉన్నత చదువులకు వెళ్లాలంటే పదవతరగతి ఫలితాలు తొలి మెట్టు అని పేర్కొన్నారు. విద్యార్థులతో ముచ్చటించి భవిష్యత్తు విద్యాప్రణాళిక అంశాలను మండల విద్యాధికారుల సమక్షంలో వివరించారు.



పూలతో ఘన స్వాగతం పలుకుతున్న నాయకులు

సంక్షేమ పథకాలే గెలుపునకు నాంది

- ఆలూరు నియోజకవర్గం వైసిపి సమన్వయకర్త విరుపాక్షి

ప్రజాశక్తి - దేవనకొండ

ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి అమలు చేసిన సంక్షేమ పథకాలే గెలుపుకు నాంది అని ఆలూరు నియోజకవర్గం వైసిపి సమన్వయకర్త విరుపాక్షి అన్నారు. మంగళవారం మండలంలోని వెలమకూరు, సింగాపురం, కూకటికొండ, పల్లె దొడ్డి, గద్దె రాళ్ల గ్రామాల్లో ఆయన పర్యటించారు. ఈ సందర్భంగా ఆయా గ్రామాల్లో వైసిపి నాయకులు రామచంద్ర, చంద్రన్న, లక్ష్మీనారాయణ, ధనుంజయ పూల వర్షంతో ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సంక్షేమ పథకాలతో పేదల అభివృద్ధికి కృషి చేస్తున్న జగన్మోహన్ రెడ్డిని మరోసారి గెలిపించాలని అదేవిధంగా తనను గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో వైసిపి నాయకులు ప్రభాకర్ రెడ్డి, హర్షవర్ధన్ రెడ్డి, నిజాలు రెడ్డి, నారాయణ రెడ్డి, దివాకర్ నాయుడు, తపాల శ్రీనివాసులు, యూసుఫ్ బాష, కబీర్, వడ్డే ఉరుకుందు, జుబేర్, రామాంజనేయులు, కేసన్న, వీరభద్ర, జనార్దన్ నాయుడు, చిన్నారెడ్డి పాల్గొన్నారు.

వీధి కుక్కల బెడద నుంచి కాపాడాలి

- మున్సిపల్ కార్యాలయం ఎదుట సిపిఎం ఆధ్వర్యంలో ధర్నా



మున్సిపల్ కమిషనర్ కు వినతిపత్రం ఇచ్చిన సిపిఎం నాయకులు

ప్రజాశక్తి - ఆదోని

వీధి కుక్కల బెడద నుంచి పట్టణ ప్రజలకు రక్షణ కల్పించాలని సిపిఎం పట్టణ కార్యదర్శి లక్ష్మన్న, పట్టణ కార్యదర్శివర్గ సభ్యులు గోపాల్, తిప్పన్న, ముక్కన్న డిమాండ్ చేశారు. మంగళవారం ఆదోని మున్సిపల్ కార్యాలయం ముందు ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఆదోని పట్టణంలో ఎక్కడ చూసినా వీధి కుక్కలు స్వైర విహారం చేస్తున్నాయని, చిన్నారులకు రేబిస్ వ్యాధి షోకే ప్రమాదం ఉందన్నారు. ఆదోనికి చెందిన కెదర్నాథ్ అనే బాలుడి రేబిస్ లక్షణాలతో ఇటీవల మరణానికి కారమైందన్నా అనుమానాలు ఉన్నాయని, పట్టణంలో వీధి కుక్కల దాడిలో చిన్నారులు, ప్రజలకు గాయలైన సందర్భాలూ ఉన్నాయన్నారు. రాత్రి సమయంలో వాహనదారులు బయటకు రావాలంటేనే భయప డాల్సిన పరిస్థితి ఉందన్నారు. కుక్కల నియంత్రణల పట్ల మున్సిపల్ అధికారులు ప్రత్యేక చొరవ చూపాలని డిమాండ్ చేశారు. అనంతరం మున్సిపల్ కమిషనర్ రామచంద్రా రెడ్డికి వినతి పత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో సిపియం పట్టణ నాయకులు నాగరాజు, క్రిష్ణ మూర్తి, వెంకటెష్, శ్రీనివాసులు, ఏక్బాల్ పాల్గొన్నారు.

విద్యార్థులకు పరీక్ష ప్యాడ్లు పంపిణీ



విద్యార్థులకు ప్యాడ్లు పంపిణీ చేస్తున్న ఎస్ఎఫ్ఐ నేతలు, తదితరులు

ప్రజాశక్తి - హోళగుంద

స్థానిక కస్తూర్బా బాలికల విద్యాలయంలో ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో దాత అయిన టువంటి మాదాసి మాదారి కురువ సంఘం మండల అధ్యక్షులు కె.పంపాపతి పదవ తర గతి విద్యార్థులకు 400 పరీక్ష ప్యాడ్లను జడ్పీ జిల్లా వైస్ చైర్మన్ భావ కె.శేషాప్పా విద్యార్థులకు మంగళవారం అందజేశారు. మాదాసి మాదారి కురువ సంఘం తాలూకా ప్రధాన కార్యదర్శి మల్లయ్య, ఎస్ఎఫ్ఐ మాజీ నాయకులు నాగరాజు మాట్లాడుతూ విద్యార్థులకు వారి భవిష్య త్తులో ఇది మొదటి మెట్టు అన్నారు. పరీక్షల సమయంలో ఎలాంటి ఆందోళన చెందకుండా ప్రశాంతంగా వచ్చిన సమాధానాలను వచ్చినట్టు ముందుగా రాయాలని తెలియజేశారు. ఆరోగ్యం పరంగా తగు జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో కురువ గదిలింగా ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.

అక్రమ రిజిస్ట్రేషన్ రద్దు చేయాలి

- దళిత నరసమ్మ వినతి

ప్రజాశక్తి - ఎమ్మిగనూరు



తన ఇంటిని అక్రమంగా రిజిస్ట్రేషన్ చేసుకున్నారని దానిని రద్దు చేసి న్యాయం చేయాలని మండల పరిధిలోని కడిమెట్ల గ్రామపంచాయతీ సిరలదొడ్డి గ్రామ హరిజన నరసమ్మ మండల పరిషత్ కార్యాలయంలో సోమవారం ఫిర్యాదు చేశారు. వివరాలు ఇలా ఇలా ఉన్నాయి. ఈ సందర్భంగా హరిజన నరసమ్మ మాట్లాడుతూ సిరాల దొడ్డి గ్రామంలో 2014 నుండి 2024 వరకు తనకు తన తండ్రి ద్వారా వచ్చిన మూడు పెంట్ల స్థలంలో ఉన్న భవనం నందు 4/163 ఇంటి శిస్తు చెల్లిస్తూ వస్తూ ఉన్నామని తమ తండ్రి భరకన్న, తల్లి సుంకులమ్మ ద్వారా సంక్రమించిందని తెలిపారు. ఇటీవల తమ బంధువైన ఎం దేవరాజు 271 రసీదు ద్వారా4/163 ఇంటి నెంబర్‌కు 230 రూపాయల రుసుము చెల్లించినట్టు రసీదును తీసుకుని తమ తల్లి మాదిగ హనుమంతమ్మ ద్వారా8588/2024 డాక్యుమెంట్ ద్వారా రిజిస్టర్ చేయించుకొని వీరిని భయభ్రాంతులు చేస్తున్నారని పేర్కొన్నారు. కావున వీరికి తప్పుడు రసీదును ఇచ్చిన వారిపై చర్యలు తీసుకొని వారి హక్కులను రద్దు చేయాలని ఆమె ఫిర్యాదు చేశారు.

చర్యలు తీసుకుంటాం

- పంచాయతీ కార్యదర్శి చెన్నయ్య

బాధితురాలు హరిజన నరసమ్మ ఫిర్యాదు చేశారని విచారణ చేసి దానిపై చర్యలు తీసుకుంటామని పంచాయతీ కార్యదర్శి చెన్నయ్య పేర్కొన్నారు. తమ వాలంటీర్లు శిల్ప ఇంటి గుత్తలు వసులు కొరకు సంతకాలు చేసిన పుస్తకాన్ని వారి ఇంటిలో ఉంచుకోగా ఎం దేవరాజు 271 రసీదును తీసుకొని తానే చెల్లించినట్టు రాసుకున్నారని దీనిపై ఫిర్యాదు చేస్తామని ఆయన తెలిపారు.

'ఉపాధి' పట్ల కేంద్రం నిర్లక్ష్యం

- వలసల నివారణలో రాష్ట్ర ప్రభుత్వం విఫలం
- పట్టించుకోని అధికారులు
- 50 రోజులు అదనంగా పని కల్పిస్తామని కలెక్టర్ ప్రకటించినా అమలు కావడం లేదు
- సబ్ కలెక్టర్ కార్యాలయం ముందు వ్యకాసం ఆధ్వర్యంలో ధర్నా



ధర్నాలో మాట్లాడుతున్న వ్యకాసం నాయకులు

ప్రజాశక్తి - ఆదోని

ఉపాధి కూలీలకు వేతనాలు చెల్లించడం పట్ల కేంద్ర ప్రభుత్వం నిర్లక్ష్యం వీడాలని ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి కెవి నారాయణ, అధ్యక్షులు వీరశేఖర్, సహాయ కార్యదర్శి తిక్కన్న, బాలకృష్ణ, రామాంజనేయులు డిమాండ్ చేశారు. మంగళవారం ఆదోని సబ్ కలెక్టర్ కార్యాలయం ముందు జిల్లా ఉపా ధ్యక్షుడు లింగన్న అధ్యక్షతన కార్యాలయం ముందు బైఠా యించి ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎన్నో ఏళ్లుగా పోరాడి సాధించుకున్న ఉపాధి హామీ చట్టాన్ని నిర్వీర్యం చేశారన్నారు. ప్రతి ఏడాది బడ్జెట్లో లక్ష కోట్లు కేటాయించాల్సి ఉండగా 60 వేల కోట్లకు కుదించడం బిజెపి ప్రభుత్వం వైఖరి తేట తేల్లమైందన్నారు. కరువు మండలాలకు రావలసిన 50 రోజుల పని దినాలు కల్పించాలన్నారు. కరువు సహాయక చర్యలు భాగంగా రేషన్ కార్డు ఉన్న ప్రతి కుటుంబానికి 14 రకాలు నిత్యవసర సరుకులు ఉచితంగా ఇవ్వాలని, 200 రోజులు పని దినాలు 600 రూపాయలు వేతనం ఇవ్వాలని, కరువు మండలాల్లో కోరుతూ సీజనల్ హాస్టల్స్ ప్రారంభించాలని డిమాండ్ చేశారు. పాత రెవెన్యూ డివిజన్ పరిధిలో లక్షలాదిమంది



సబ్ కలెక్టర్ కార్యాలయ తలుపులకు వినతి పత్రాలన్ని అంటించి నిరసన తెలిపిన నాయకులు

పొట్టచేత పట్టుకుని వలసలు వెళుతుంటే వలసలు నివారించడంలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు పూర్తిగా విఫలం చెందాయని వారు విమర్శించారు. పత్రికల్లో మాత్రమే కరువు మండలాలుగా ప్రకటించారు తప్ప ఒక్క రూపాయి కూడా మండలాలకు సహాయం అందించలేని పరిస్థితుల్లో బిజెపి, వైసిపి ప్రభుత్వాలు ఉన్నాయని వారు ఆవేదన వ్యక్తం చేశారు. కరువు మండలాల్లో 50 రోజులు అదనపు పని దినాలు కల్పిస్తామని కలెక్టర్ ప్రకటించి వారం రోజులు గడుస్తున్నా నేటికీ ఆచరణకు నోచుకోలేదన్నారు. అనంతరం సబ్ కలెక్టర్ కార్యాలయం ఏఓ శేషయ్యకు వినతి పత్రం తీసుకోవాలని కోరగా నిర్లక్ష్యంగా వహించడంతో సబ్ కలెక్టర్ కార్యాలయంలోకి వెళ్లి సిబ్బందిని నిలదీశారు. అనంతరం సబ్ కలెక్టర్ కార్యాలయం తలుపులకు వినతి పత్రాన్ని అతికించారు. అధికారులకు కనీసం వినతిపత్రం తీసుకునే తీరిక కూడా లేదని వారు ఆవేదన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ కార్మిక సంఘం సీనియర్ నాయకులు దస్తగిరి, శ్రీరాములు, సురేంద్ర, ఆదోని మండల అధ్యక్షులు రంగనాథ్, దేవనకొండ మండల కార్యదర్శి భాషా, ఆస్పరి మండల కార్యదర్శి రామాంజనేయులు, పెద్దకడూబురు మండల, తుగ్గలి మండల అధ్యక్షులు రంగరాజు అధ్యక్షులు హనుమంతు, సిఐటియు పట్టణ అధ్యక్ష కార్యదర్శులు గోపాల్ తిప్పన్న ఉపాధ్యక్షులు లక్ష్మన్న, సిఐటియు మండల కార్యదర్శి బి వీరారెడ్డి, కోసిగి మండల సిఐటియు నాయకులు రాముడు, వ్యవసాయ కార్మిక సం ఘం స్థానిక మండల నాయకులు గోవిందు, రహిమాన్, రామప్ప రైతు సంఘం నాయకులు హనుమంత్ రెడ్డి, హనుమంతు ఉపాధి కూలీలు నాయకులు పాల్గొన్నారు.

సీట్లు కేటాయించిన పార్టీకే మద్దతు

- బిసి ఫెడరేషన్

ప్రజాశక్తి - ఆదోని

బీసీ థామాషా ప్రకారం అసెంబ్లీ, పార్లమెంట్ సీట్లు కేటాయించిన పార్టీకే బీసీల మద్దతు ఉంటుందని బిసి ఫెడరేషన్ రాష్ట్ర ఉపాధ్యక్షులు దస్తగిరి నాయుడు, డివిజన్ వైస్ ప్రెసిడెంట్ పెద్దహరివాణం దేవేంద్రప్ప, తాలూకా ఆర్గనైజింగ్ సెక్రటరీ శేక్షావలి డిమాండ్ చేశారు. మంగళవారం ఆదోనిలోని బీసీ ఫెడరేషన్ కార్యాలయంలో రౌండ్ టేబుల్ సమా వేశంలో వారు మాట్లాడారు. బీసీల డిమాండ్లను ఎన్నికల మేనిఫెస్టోలో పొందపరచని పార్టీలకు 2024లో గుణపాఠం చెప్తామని హెచ్చరించారు. బీసీలకు చట్ట సభల్లో 50 శాతం రిజర్వేషన్లకు పార్లమెంట్ బిల్లు పెట్టే విధంగా తీర్మానం చేయాలన్నారు. రాష్ట్ర బడ్జెట్లో బీసీల వాటా 50 శాతం కేటాయించాలన్నారు. కేంద్రంలో బీసీలకు ప్రత్యేక మంత్రిత్వ శాఖ ఏర్పాటుకు ఆయా రాజకీయ పార్టీలు మద్దతు తెలపాలన్నారు. కేంద్రంలో బీసీ కమిషన్‌కు చట్టబద్ధత కల్పించాలన్నారు. ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ యాక్ట్‌లో బీసీలకు మినహాయించా లన్నారు. బీసీ ఆక్ట్‌ను తీసుకురావాలన్నారు. రాష్ట్రంలో బీసీ విద్యార్థులకు కేజీ నుంచి పీజీ వరకు ఉచిత విద్య కల్పించేటట్లు రాష్ట్ర ప్రభుత్వం కృషి చేయాలన్నారు. బీసీ విద్యార్థులకు రాష్ట్ర వ్యాప్తంగా మండలానికి ఒక గురుకుల పాఠశాల ఏర్పాటు చేయాలన్నారు. నాణ్యమైన విద్యను అందించాలన్నారు. కులవృత్తి కోల్పోయిన బీసీ కులాలను గుర్తించి ఆయా కులాలకు రూ.1000 కోట్లతో కార్పొరేషన్లు ఏర్పాటు చేసి ఎలాంటి పూచి కత్తు లేకుండా 80 శాతం సబ్సిడీతో లక్ష నుండి 50 లక్షల వరకు రుణాలు ఇవ్వాలన్నారు. నామినేటెడ్ పోస్టులను బీసీలతో నింపాలన్నారు. అన్ని రాజకీయ పార్టీలు బీసీల అభివృద్ధి తోడ్పాటుకు అందించా లన్నారు. జిల్లాలు మండలాలు గ్రామీణ స్థాయి వరకు బీసీ రాజ్యాధికారమే ఒక ఎజెండాగా తీసుకొని ఓటు మాదే సీటు మాదే అనే నినాదంతో డాక్టర్ బిఆర్ అంబేద్కర్, పూలే ఆశయాలను ముందు తీసుకెళ్తామని ఈ సమావేశంలో తీర్మానం చేశారు. ఈ సమావేశంలో డివిజన్ గౌరవ సలహాదారులు ధనాధపురం శేషన్న, ఆదోని పట్టణం ఉపాధ్యక్షులు వడ్డే శ్రీనివాసులు, తాలూకా గౌరవ సలహాదారులు బండారి రాజేశ్వరరావు వీరభద్ర, మరాఠి వెంకటేశులు, బి మల్లేశ్వరప్ప, డాక్టర్ యు సోమశేఖర్, మోహన్, కత్తి ప్రసాద్ పాల్గొన్నారు.



సమావేశాలు మాట్లాడిన నాయకులు

జోడు రథోత్సవాలకు ఇబ్బంది కలగకుండా చూడండి

- గూళ్యం గ్రామస్తుల విజ్ఞప్తి

ప్రజాశక్తి - హాలహర్వి

మండల పరిధిలోగల గూళ్యం గ్రామములో వెలసిన శ్రీ శరణు సిద్దేశ్వర స్వామి, శ్రీ శరణు గాది లింగేశ్వర స్వామి గురు శిష్యుల జోడు రథోత్సవం 14-03-2024 తేదిన గురువారం జరుగునుందని, ఈరథోత్సవమును చూడడానికి కర్నాటక, మహారాష్ట్ర, తెలంగాణ, తమిళనాడు రాష్ట్రాల నుండి లక్షలాది భక్తులు గ్రామానికి వస్తారని, వచ్చిన వారికి ఎలాంటి అసౌకర్యం కలగకుండా ఉండేలా చూడాలని గ్రామస్తులు కోరారు. మంగళవారం వారు మాట్లాడుతూ ఇక్కడ ప్రజలు నీటి సమస్య కొరకు చాలా ఇబ్బంది పడుతున్నారని, జాతరకు వచ్చు భక్తులకు నీటి సమస్య లేకుండా చూడాలని, గూళ్యం గ్రామానికి చుట్టు ప్రక్కల ఉన్నటువంటి రహాదారులు ముఖ్యంగా హాలహర్వి నుండి గూళ్యం వరకు గల రోడ్డుకు రెండు వైపులా కంపచెట్లు విపరీతంగా పెరిగినవి బస్సులు, ఆటోలు ఇతర వాహనాలు రావడానికి రెండు వాహనాలు ఎదురుగా వచ్చినప్పుడు రోడ్డు దిగడానికి చాలా ఇబ్బంది గా ఉన్నది కావున రోడ్డుకు ఉన్నటువంటి కంప చెట్లను జె.సి.బి తో తొలగించి ప్రయాణికులకు ఇబ్బంది లేకుండా చూడాలి అలాగే రోడ్డుకు రెండు వైపులా గ్రావెల్ వేసి వాహనాలకు ఎలాంటి ఇబ్బంది లేకుండా చూడాలని పేర్కొన్నారు. బాపురం నుండి గూళ్యం వరకు ఉన్న రోడ్డు పూర్తిగా గుంతలు మయం అయ్యిందని, ఈ రోడ్డు బాగు చేయకపోతే ప్రమాదాలు జరిగే అవకాశం ఉంది కావున ఆ రోడ్డును బాగు చేయాలని కోరారు. గ్రామములో దోమలు బెడద ఎక్కువ అయినదున దోమల మందు కొట్టించాకి నీటిసమస్య, విద్యుత్ అంతరాయం లేకుండా, డ్రైనేజ్,వీదిలైట్లు, హెల్త్ సెంటర్ , బస్సు సౌకర్యం, పోలీస్ సిబ్బంది అన్నీ ఏర్పాటు చేసి వచ్చిన భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా అన్నీ సౌకర్యాలు కల్పించేవిదంగా అన్నీ శాఖల అధికారులకు ఆదేశాలు జారీ చేసి అభివృద్ధి పనులు చేయించాలని విజ్ఞప్తి చేశారు. వచ్చిన భక్తులకు ట్యాంకర్ ద్వారా నీటి సౌకర్యం కల్పించి జోడు రథోత్సవంను దిగ్విజయంగా జరిపించాలని, ముందు జాగ్రత్తగా అన్ని సౌకర్యాలు కల్పించాలని అధికారులను గ్రామస్తులు కోరారు.



సైన్స్ పట్ల ఆసక్తి పెంచుకోవాలి

ప్రజాశక్తి - కౌతాళం

ప్రతి విద్యార్థి పోటీ ప్రపంచంలో సైన్స్ ఆసక్తి పెంచుకోవాలని హెచ్ఎం రమేష్ నాయుడు పేర్కొన్నారు. మంగళవారం మండల పరిధిలోని ఎరిగేరి గ్రామ ఉన్నత పాఠశాలలో సైన్స్ ఎక్స్పోను పాఠశాల ప్రధానోపాధ్యాయులు రమేష్ నాయుడు ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా బదినేహల్, ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు హరినాథ్ రావు, ఉరుకుంద ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయిని సునీత దేవి హాజరై విద్యా ర్థులు తయారుచేసిన స్టాల్స్‌లను పరిశీలించి, విద్యార్థులను ప్రశంసించారు. ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయులు రమేష్ నాయుడు, హరినాథ్ రావు, సునీత దేవి మాట్లాడుతూ విద్యార్థులు చిన్ననాటి నుంచి సైన్స్ పట్ల ఆసక్తి పెంచుకోవాలని, శాస్త్రీయ దృక్పథాన్ని అలవర్చుకోవాలని, నిజ జీవితంలో సైన్స్ ఆవశ్యకత వినియోగం గురించి విద్యార్థులు తెలుసు కోవాలన్నారు. సైన్స్ రంగానికి వివిధ శాస్త్రవేత్తలు చేసిన కృషిని ప్రశంసించాలని, మూఢ నమ్మకాలు వీడాలని, పర్యావరణ పరిరక్షణ గురించి విద్యార్థులు తెలుసుకోవాలని సూచించారు. సైన్స్ రంగంలో మరింత ముందుకెళ్లాలని తెలియజేశారు. ఈ సందర్భంగా సైన్సు ఉపాధ్యాయులు రేణుకమ్మ, బీరప్ప చిట్టి రాజు రాజ్యలక్ష్మి రంగారెడ్డి రంగన్నను సన్మా నించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయుని, ఉపాధ్యాయులు మాధురి, శ్రీనివాసులు, రాము, వెంకటేశులు, అబ్దుల్ రహీం, లీలావతి, సుధారాణి, జయరాణి, లింగన్న,రమేష్, నల్లన్న, సుధాకర్ నాయక్, పాల్గొన్నారు.

కర్ణాటక మద్యం స్వాధీనం

- ఇద్దరిపై కేసు నమోదు

ప్రజాశక్తి - పెద్దకడబూరు

అక్రమంగా తరలిస్తున్న కర్ణాటక మద్యమాన్ని పెద్దకడబూరు పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. వివరాలు ఇలా ఉన్నాయి. మండల పరిధిలోని కమ్మలదిన్నె గ్రామ పరిధిలో మంగళవారం అక్రమంగా తరలిస్తున్న కర్ణాటకకు చెందిన 6 బాక్సుల మద్యమాన్నిపోలీసులు దాడులు చేసి స్వాధీనం చేసుకొని మల్కాపురం గ్రామానికి చెందిన ఇద్దరిపై కేసు నమోదు చేసి రిమాండ్‌కు తరలించినట్లు ఎస్ఐ మహేష్ తెలిపారు.



వివరాలు వెల్లడిస్తున్న పోలీసులు

'జయహో బీసీ'లో ఎమ్మిగనూరు టిడిపి నేతలు

ప్రజాశక్తి - ఎమ్మిగనూరు రూరల్

మంగళగిరిలో నిర్వహించిన జయహో బీసీ బహిరంగసభకు తెలుగుదేశం పార్టీ రాష్ట్ర ఉపాధ్యక్షులు ఎమ్మిగనూరు మాజీ శాసనసభ్యులు డాక్టర్ బి.వి జయనాగేశ్వర రెడ్డి ఆదేశాల మేరకు కర్నూల్ పార్లమెంట్ బీసీ సాధికారిక కమిటీ సభ్యులు తిమ్మాపురం వెంకటేశ్వర్లు, కలగట్ల శంకర్ గౌడ్, కైరవాడి కే వీరేష్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బీసీలకు పెద్ద పీట వేస్తున్న టిడిపి జనసేన కూటమికి అత్యధిక సీట్లతో గెలుపొంది విజయ కేతనం ఎగరవేస్తారని ఆనందం వ్యక్తం చేశారు.





హోళగుందలో 'మేం సిద్ధం - మా బూత్ సిద్ధం'

ప్రజాశక్తి - హోళగుంద

మండలంలో 'మేము సిద్ధం-మా బూత్ సిద్ధం' కార్యక్రమాన్ని హోళగుంద వైకాపా మండల కన్వీనర్ షఫీ ఉల్ల, జెసిఎస్ కన్వీనర్ మలికార్జున ఆధ్వర్యంలో మంగళవారం నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా ఆలూరు వైకాపా నియోజకవర్గ ఇన్చార్జి సోదరుడు బుసినే. శ్రీరాములు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో వారు మాట్లాడుతూ.... హెూళగుంద మండల పరిధిలోని గజ్జహళ్లి, వందవాగిలి, లింగంపల్లి, చిన్నహ్యాట గ్రామాల్లో పర్యటించి బూత్ కమిటీ సభ్యులను ఎన్నుకోవడం జరుగుతుందని అలాగే ఆ కమిటీ ద్వారా ప్రజల్లోకి నేరుగా ప్రతి ఇంటికి జగన్మోహన్ రెడ్డి అందిస్తున్న పథకాలను సచివాలయ కన్వీనర్లు, వాలంటీర్లు గృహసారథులు తోపాటు బూత్ కమిటీ సభ్యులు కూడా ప్రతి ఇంటి దగ్గరికి వెళ్లి వివరించి మళ్లీ జగన్మోహన్ రెడ్డి ని సీఎం చేసుకోవాలని, ఆలూరు వైకాపా ఇన్చార్జి విరుపాక్షిని ఎమ్మెల్యేగా గెలిపించే దిశగా ముందడుగు వేయాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో ఆయా గ్రామాల వైసిపి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

ప్రయివేట్ పాఠశాల్లో ఉచిత విద్యకు దరఖాస్తులు

ప్రజాశక్తి - గోనెగండ్ల

జిల్లా విద్యాశాఖ అధికారుల ఆదేశాల మేరకు విద్యాహక్కు చట్టం కింద గోనెగండ్ల మండలంలోని ప్రైవేట్,అన్ ఎయిడెడ్ పాఠశాలల్లో ప్రవేశాలకు దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు మండల విద్యాశాఖ అధికారులు ఎంఈఓ-1 రామాంజనేయులు, ఎంఈఓ-2 నీలకంఠలు తెలిపారు. మంగళవారం వారు విలేకరులతో మాట్లాడుతూ 2024-25 విద్యా సంవత్సరానికి గాను మండలంలో ప్రతికూల పరిస్థితులు ఎదుర్కొంటున్న ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీ వర్గాల పేద విద్యార్థులు వారి సమీప నివాస ప్రాంతంలో ప్రైవేటు, అన్ ఎయిడెడ్ పాఠశాలల్లో ఒకటి తరగతిలో ప్రవేశాలకు దరఖాస్తు చేసుకోవాలన్నారు. విద్యాహక్కు చట్టం కింద 25 శాతం ఉచిత కోటా కింద ప్రవేశాల కొరకు పాఠశాల విద్యాశాఖ కర్నూలు జిల్లా సమగ్ర శిక్ష అధికారుల ఆదేశాల మేరకు మండలంలో దరఖాస్తులు కోరుతున్నట్లు వారు తెలిపారు. అర్హులైన విద్యార్థులు ఆధార్ కార్డు ద్వారా ప్రాథమిక వివరాలతో ఆన్‌లైన్‌లో ఈనెల 5వ తేదీ నుంచి 25వ తేదీ వరకు దరఖాస్తు చేసుకోవచ్చని తెలిపారు. అర్హులైన విద్యార్థులకు లాటరీ విధానం ద్వారా సీట్లు కేటాయించడం జరుగుతుందని పేర్కొన్నారు.

ఫెయిల్ విద్యార్థులకు అవకాశం

ప్రజాశక్తి - ఆదోని

2014కు ముందు డిగ్రీలో ఫెయిలైన విద్యార్థులు పరీక్షలు రాసేందుకు రాలయసీమ విశ్వవిద్యాలయం అవకాశం కల్పించిందని ఆదోని ఆర్ట్స్ కాలేజీ ప్రిన్సిపాల్ మురళీ మోహన్ మంగళవారం విలేకరులకు తెలిపారు. ప్రత్యేక సప్లిమెంటరీ పరీక్షలను మే లేదా జూన్ మాసాలలో నిర్వహించేందుకు ఏర్పాట్లు చేస్తోందన్నారు. ఆన్లైన్ వెబ్సైట్ http:// rsuad-mi ssion.com ద్వారా పరీక్ష రుసుమును 6వ తేదీ నుండి చెల్లించాలన్నారు. విద్యార్థులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. వివరాలు కళాశాల ఆఫీసులో సంప్రదించాలన్నారు.

షాపింగ్ కాంప్లెక్స్ నిర్మాణం కూల్చివేత

ప్రజాశక్తి - ఆదోని

ఆదోని పట్టణంలోని పాత బస్టాండు మైదానం ఆనుకొని ఉన్న షాపింగ్ కాంప్లెక్స్‌ను కూల్చేందుకు మున్సిపల్ అధికారులు మంగళవారం పూనుకున్నారు. దశాబ్ద కాలంగా దుకాణాలలో వ్యాపారం నిర్వహిం చుకుంటూ జీవిస్తున్నామని ఉన్నపలంగా కూల్చి వేయడం వల్ల ఉపాధి కోల్పోయి రోడ్డును పడుతున్నా మని వ్యాపారులు వాపోయారు తమకు ప్రత్యమ్నాయ ఏర్పాట్లు చేయాలని వారు వాపోయారు. ఇదే విషయాన్ని మున్సిపల్ ఇంజనీర్ వెంకట చలపతి రెడ్డిని వివరణ కోరగా ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. పాత బస్టాండ్ మైదానంలో రూ.33కోట్లు వ్యయంతో షాపింగ్ కాంప్లెక్స్ నిర్మాణం కొరకు ప్రభుత్వము ఎస్టిమేషన్ పంపిందని, ముందుగానే 9 దుకాణ లీజుదారులకు నోటీసులు ఇచ్చామని తెలిపారు. మైదా నంలో కొత్త షాపింగ్ నిర్మాణం కావాలంటే పాత వాటి ని కూల్చక తప్పదని సహకరించాలని విజ్ఞప్తి చేశారు.





బొగ్గు లైన్ ప్రాంత ప్రజలతో మాట్లాడుతున్న సిపిఎం పట్టణ కార్యదర్శి నరసింహ

టిడిపిలోకి గుమ్మనూరు జయరాం

- వైసిపికి, మంత్రి పదవికి రాజీనామా
- ఆలూరు వైసిపికి ఎదురుదెబ్బ

ప్రజాశక్తి-కర్నూలు ప్రతినిధి

వైసిపికి, మంత్రి పదవికి గుమ్మనూరు జయరాం రాజీనామా చేశారు. గుంటూరు జిల్లా మంగళగిరిలో మంగళవారం టిడిపి నిర్వహించిన జయహో బిసి సదస్సులో చంద్రబాబు సమక్షంలో జయరాం టిడిపిలో చేరారు. ఆయనతో పాటు ఆయన అనుచరులు వైసిపిని వీడి టిడిపిలో చేరడంతో ఆలూరు వైసిపికి ఎదురుదెబ్బ తగిలింది. గుమ్మనూరు జయరాం 2001లో ఏదూరు టిడిపి ఎంపిటిసి అభ్యర్థిగా పోటీచేసి ఓటమి పాలయ్యారు. ఆయన 2005లో చిప్పగిరి మండల జడ్‌పిటిసిగా గెలుపొందారు. 2009 ఆంధ్రప్రదేశ్ అసెంబ్లీ ఎన్నికల్లో ప్రజారాజ్యం పార్టీ నుండి ఎమ్మెల్యేగా పోటీ చేసి ఓటమిపాలయ్యారు. జయరాం 2011లో వైసిపిలో చేరారు. 2014లో అసెంబ్లీ ఎన్నికల్లో ఆలూరు అసెంబ్లీ నియోజకవర్గం నుంచి వైసిపి తరపున పోటీ చేసి తొలిసారి ఎమ్మెల్యేగా గెలిచి అసెంబ్లీలోకి అడుగు పెట్టారు. 2019 అసెంబ్లీ ఎన్నికల్లో ఆలూరు అసెంబ్లీ నియోజకవర్గం నుండి వైసిపి అభ్యర్థిగా పోటీ చేసి రెండోసారి ఎమ్మెల్యేగా గెలిచి ఆంధ్రప్రదేశ్ కార్మిక, ఉపాధిశిక్షణ శాఖ మంత్రిగా పని చేశారు. వైసిపి అధిష్టానం చేపట్టిన నియోజకవర్గ సమన్వకర్తల మార్పుల్లో భాగంగా ఆలూరు నియోజకవర్గంలో సిట్టింగ్ మంత్రి గుమ్మనూరు జయరాంను కాదని ఆ స్థానంలో చిప్పగిరి జడ్‌పిటిసి బుసినే విరూపాక్షిని నియోజకవర్గ సమన్వయకర్తగా నియమించారు. గుమ్మనూరు జయరాంను కర్నూలు ఎంపి అభ్యర్థిగా ప్రకటించారు. తాను ఎంపి అభ్యర్థిగా పోటీ చేయనని, ఆలూరు నుంచే పోటీచేయాలని భావిస్తున్నట్లు జయరాం



చంద్రబాబు సమక్షంలో టిడిపిలో చేరుతున్న గుమ్మనూరు జయరాం

వైసిపి అధిష్టానంతో తేల్చి చెప్పారు. గుమ్మనూరు జయరాం వైసిపి అధిష్టానానికి దూరంగా ఉంటూ వచ్చారు. అధిష్టానం పలు సార్లు ప్రయత్నించినా జయరాం అందుబాటులోకి రాలేదు. దాంతో కర్నూలు ఎంపి అభ్యర్థిగా కర్నూలు నగరపాలక సంస్థ మేయర్ బివై.రామయ్యను ఖరారు చేశారు. తరువాత గుమ్మనూరు జయరాం నుంచి ముఖ్యమంత్రి వైఎస్.జగన్ మోహన్ రెడ్డి అమరావతికి పిలిపించి మాట్లాడారు. తరువాత గత నెల 15న ఎమ్మిగనూరు ఎమ్మెల్యే చెన్నకేశవరెడ్డి మనువడి వివాహానికి ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి హాజరైన సమయంలో గుమ్మనూరు జయరాం కూడా హాజరయ్యారు. దాంతో జయరాం వైసిపిలో కొనసాగుతున్నారని చర్చ సాగింది. మళ్లీ ఆయన వైసిపిని వీడేందుకు సిద్ధం అయినట్లు వార్తలు వచ్చాయి. ఆలూరు నియోజకవర్గ సమన్వయకర్తగా విరూపాక్షిని నియమించినప్పటి నుంచి జయరాం వైసిపి పట్ల అసంతృప్తితోనే ఉన్నారు. ఆయన వర్గంలోనూ తీవ్ర అసంతృప్తి వ్యక్తం అవుతోంది. గుమ్మనూరు జయరాం సోదరుడు గుమ్మనూరు నారాయణ వైసిపికి, ఆలూరు మార్కెట్ యార్డు ఛైర్మన్ పదవికి ఇటీవల రాజీనామా చేశారు. దేవనకొండ మండల వైసిపి కన్వీనర్ కప్పట్రాళ్ల మల్లికార్జున, జడ్‌పిటిసి రామకృష్ణ వైసిపికి రాజీమానా చేశారు. దీంతో ఆలూరు నియోజకవర్గంలో వైసిపికి ఎదరుదెబ్బ తగిలింది.

గుంతకల్ నుంచి పోటీ...

అనంతపురం జిల్లా గుంతకల్ నుంచి పోటీ చేయడానికి తాను సుముఖంగా ఉన్నానని గుమ్మనూరు జయరావం వెల్లడించారు. విజయవాడలో ఆయన విలేకరులతో మాట్లాడుతూ తన రాజీనామా విషయాన్ని వెల్లడించారు. 12 ఏళ్ల నుంచి వైసిపి జెండా మోశానన్నారు. రెండు సార్లు ఎమ్మెల్యేగా ఉన్నానని, మంత్రిగా కూడా చేశానని తెలిపారు. ఆలూరు ప్రజల మనోభావాలకు అనుగుణంగా వైసిపిని వీడుతున్నానన్నారు. ఆలూరు నియోజకవర్గంలోనే ఉండాలని కోరుకున్నానని, ఎంపీ పదవి వద్దన్నానని తెలిపారు. తమ నియోజకవర్గం ప్రజలు కూడా అక్కడే ఉండాలని కోరుకుంటున్నారని అన్నారు. తన సొంతూరు గుంతకల్ దగ్గర్లోనే ఉందని, కాబట్టి తాను గుంతకల్ నుంచి పోటీ చేయాలని భావిస్తున్నానన్నారు. కర్ణాటకలో తన సోదరుడు మంత్రిగా ఉన్నారంతేనని, తానేమీ కాంగ్రెస్ పార్టీతో టచ్‌లో లేనని తెలిపారు. సీఎం జగన్ నా.. నా.. అంటున్నారని, కానీ ఉమ్మడి కర్నూలు జిల్లాలో బిసిలకు న్యాయం జరగలేదన్నారు. బోయను, ఎస్సీని, ముస్లింలను తీసేశారన్నారు. జగన్‌ను ఓ దేవుడిగానే చూశానని, 2022 తర్వాత జగన్ విగ్రహంగా మారారని, ఆ విగ్రహానికి సజ్జల, ధనుంజయ్ రెడ్డిలు పూజారులని, పూజారులు వాళ్ల కొడుకులకే న్యాయం చేస్తున్నారు కానీ భక్తులకు న్యాయం చేయడం లేదని తెలిపారు.

బొగ్గులైన్ జోలికొస్తే మిగిలేది బూడిదే..

- బలవంతంగా ఇళ్లు చేయించడం తగదు
- చేతనైతే అన్ని సౌకర్యాలు కల్పించాకే ఖాళీ చేయించండి : సిపిఎం

ప్రజాశక్తి - నంద్యాల

నంద్యాల పట్టణంలోని బొగ్గులైన ప్రాంత ప్రజల జోలికొస్తే అధికార పార్టీ ఎంపీ, ఎమ్మెల్యేలకు రానున్న ఎన్నికల్లో మిగిలేది బూడిదేనని సిపిఎం పట్టణ కార్యదర్శి పుల్లా నరసింహులు విమర్శించారు. ఎంపీ పోచ బ్రహ్మానంద రెడ్డి, ఎమ్మెల్యే శిల్పా రవిచంద్ర కిషోర్ రెడ్డిలు బొగ్గులైన్ ప్రజలను బలవంతంగా అక్కడినుండి ఇల్లు ఖాళీ చేయించాలని చూస్తున్నారని, ఇది మంచి పద్ధతి కాదన్నారు. మంగళవారం బొగ్గులైన్ ప్రాంతంలో సిపిఎం ప్రతినిధులు పర్యటించి అక్కడి ప్రజల సమస్యలు అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా పుల్లా నరసింహ మాట్లాడుతూ ఎంపీ పోచా బ్రహ్మానంద రెడ్డి ఆస్తులు కనపడాలని, బాగా రేట్లు వస్తాయని బొగ్గులైన్ ప్రాంత పేద ప్రజలను బెదిరింపులతో ఖాళీ చేయించడం తగదన్నారు. స్థానిక ఎమ్మెల్యే శిల్పా రవిచంద్ర కిషోర్ రెడ్డి గత జనవరి నెలలో బొగ్గులైన్ ప్రాంత ప్రజలు భయపడాల్సిన అవసరం లేదని, బొగ్గులైన ప్రాంతంలో ఉన్న 600 కుటుంబాలకు టిడ్కో ఇళ్లలో అన్ని సౌకర్యాలు కల్పించిన తర్వాత, బైపాస్‌లో అందరికీ ఇళ్ల స్థలాలు ఇచ్చి ఇల్లు నిర్మించి అక్కడ అన్ని సౌకర్యాలు కల్పించిన తర్వాతనే ఇక్కడి నుంచి ఖాళీ చేయిస్తామని హామీనిచ్చారని చెప్పారు. ఇళ్ల పట్టాలు ఇచ్చి ఇల్లు నిర్మించడంలో ఎమ్మెల్యే శిల్పా రవి చంద్ర కిషోర్ రెడ్డి విఫలమయ్యారని విమర్శించారు. టిడ్కో ఇళ్లల్లో కూడా సౌకర్యాలు కల్పించడంలో స్థానిక అధికార పార్టీ పూర్తిగా విఫలమైందని అన్నారు. బొగ్గులైన్ ప్రాంత ప్రజలకు ఇళ్ల స్థలాలు ఇచ్చిన చోట అన్ని సౌకర్యాలు కల్పించిన తర్వాత ఇక్కడి నుంచి ఖాళీ చేయించాలని, లేనిపక్షంలో రాబోయే ఎలక్షన్లలో బొగ్గులైన్ ప్రాంత పేద ప్రజల తగిన బుద్ధి చెబుతారని అన్నారు. బొగ్గులైన్ ప్రాంత ప్రజల జోలికొస్తే రాబోయే ఎలక్షన్స్‌లో అధికార పార్టీకి బూడిదే మిగులుతుందన్నారు. బొగ్గులైన ప్రాంత ప్రజలకు సిపిఎం అండగా నిలబడుతుందని తెలిపారు. తక్షణమే బొగ్గులైన్ ప్రాంత ప్రజలకు అన్ని సౌకర్యాలు కల్పించాలని కోరారు. కార్యక్రమంలో యువజన నాయకులు సాయి, హరి, కరుణాకర్, ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

ప్రశాంత ఎన్నికలకు సహకరించాలి

- జిల్లా కలెక్టర్ కె.శ్రీనివాసులు
- సమస్యాత్మక పోలింగ్ కేంద్రాలను తనిఖీ


ప్రజాశక్తి - గడివేముల



గ్రామస్తులతో మాట్లాడుతున్న జిల్లా కలెక్టర్

త్వరలో జరగనున్న సార్వత్రిక ఎన్నికల పోలింగ్ ప్రశాంతంగా నిర్వహించేందుకు గ్రామస్తులు సహకరించాలని జిల్లా కలెక్టర్ కె.శ్రీనివాసులు విజ్ఞప్తి చేశారు. మంగళవారం గడివేముల మండలంలోని పెసరవాయి, చిందుకూరు సమస్యాత్మక పోలింగ్ కేంద్రాలను జిల్లా కలెక్టర్ కె.శ్రీనివాసులు, ఎస్పీ కె.రఘువీర్ రెడ్డిలు తనిఖీ చేసి అధికారులకు పలు ఆదేశాలు జారీ చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ రానున్న సాధారణ ఎన్నికల పోలింగ్ స్వేచ్ఛాయుత వాతావరణంలో నిర్వహించేందుకు అధికారులకు సహకరించాలని గ్రామస్తులను కోరారు. సమస్యాత్మక పోలింగ్ కేంద్రాలలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా కట్టుదిట్టమైన భద్రతా ఏర్పాట్ల మధ్య పోలింగ్ నిర్వహించేందుకు అన్ని రకాల ముందస్తు జాగ్రత్త చర్యలు తీసుకుంటామని చెప్పారు. గత ఎన్నికల్లో గొడవలు, అల్లర్లు జరిగిన పోలింగ్ కేంద్రాలను సమస్యాత్మక పోలింగ్ కేంద్రాలుగా గుర్తించి భవిష్యత్తులో జరిగే పోలింగ్‌లో ఎలాంటి సంఘటనలు చోటు చేసుకోకుండా పటిష్ట చర్యలు చేపట్టామన్నారు. ఎస్పీ కె.రఘువీర్ రెడ్డి మాట్లాడుతూ రాబోయే ఎన్నికల్లో సున్నితమైన, అతి సున్నితమైన పోలింగ్ కేంద్రాలలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పోలీస్ బలగాలతో కట్టుదిట్టమైన భద్రతా ఏర్పాట్లు చేస్తామన్నారు. ఎవరైనా ఎన్నికల్లో అలజడులు సృష్టించినా, ప్రోత్సహించినా, పోలీస్ శాఖ కఠిన చర్యలు తీసుకుంటుందని హెచ్చరించారు. గ్రామ స్థాయిలో ఏవైనా సమస్యలు ఉంటే అధికారుల దృష్టికి తీసుకురావాలని, వాటిని పరిష్కరించేందుకు కృషి చేస్తామన్నారు. వ్యక్తిగత తగాదాలకు పోకుండా, ఘర్షణలకు పాల్పడకుండా ఉండాలన్నారు. శాంతిభద్రతలకు విఘాతం కలిగించే వ్యక్తుల పట్ల కఠిన చర్యలు తీసుకుంటామని తెలపారు. త్వరలోనే కేంద్ర బలగాలు కూడా వస్తాయని, వారితో ఫ్లాగ్ మార్చ్ చేయిస్తామన్నారు. కార్యక్రమంలో డిఎస్పి రవీంద్రనాథ్ రెడ్డి, స్పెషల్ బ్రాంచ్ సిఐ వెంకటేశ్వర్లు, గడివేములఎస్పై బీటీ వెంకటసుబ్బయ్య, రాజకీయ నాయకులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

రావణ వాహనంపై స్వామి అమ్మవార్లు



రావణ వాహనంపై గ్రామోత్సవంలో స్వామి అమ్మవార్లు

ప్రజాశక్తి - శ్రీశైలం

శ్రీశైల క్షేత్రంలో జరుగుతున్న మహాశివరాత్రి బ్రహ్మోత్సవాలలో భాగంగా 5వ రోజు మంగళవారం రావణ వాహనంపై భ్రమరాంబ మల్లికార్జున స్వామి వార్లు భక్తులకు దర్శనమిచ్చారు. ముందుగా ఉదయం నుండి రాత్రి వరకు స్వామి అమ్మవార్లకు విశేష ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఉత్సవాలలో భాగంగా ఆలయ ప్రాంగణంలోని అక్కమహాదేవి అలంకార మండపంలో స్వామి అమ్మ వార్ల ఉత్సవమూర్తులను రావణ వాహనంపై ఏర్పాటు చేసి ప్రత్యేక పూజలు చేశారు. ఆ తర్వాత వివిధ కళారూపాల నృత్య ప్రదర్శనలు, విద్యుత్ దీపాలు, వేదమంత్రాల మధ్య రావణ వాహనంపై ఉన్న స్వామి అమ్మవార్లను ఆలయ ప్రాంగణం ద్వారా ఆలయ రాజగోపురం గుండా ప్రధాన వీధుల్లోకి ప్రవేశింపజేసి రథశాల వద్ద నుండి నంది గుడి, బయలు వీరభద్ర స్వామి, అక్కడి నుండి ఆలయంలోకి ప్రధాన వీధుల్లో వైభవంగా వేలాదిమంది భక్తుల మధ్య గ్రామోత్సవం నిర్వహించారు. గ్రామోత్సవంలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ప్రత్యేక పోలీసు బందోబస్తును ఏర్పాటు చేశారు. భక్తులను అలరించేందుకు దేవస్థానం శివ దీక్ష శిబిరాలలో, పుష్కరిని వద్ద, భ్రామరీ కళావేదిక వద్ద ప్రత్యేక సాంస్కృతిక కార్యక్రమాలను ఏర్పాటు చేసింది.

కాణిపాకం దేవస్థానం వారిచే పట్టు వస్త్రాలు సమర్పణ : భ్రమరాంబ మల్లికార్జున స్వామి వార్లకు వరసిద్ధి వినాయక కాణిపాకం దేవస్థానం వారు పట్టు వస్త్రాలను సమర్పించారు. ముందుగా కాణిపాకం దేవస్థానం ట్రస్ట్ బోర్డ్ చైర్మన్ ఎ.మోహన్ రెడ్డి, ఇఒ వెంకటేష్ అర్చక వేద పండితులు పట్టు వస్త్రాలతో ఆలయ రాజగోపురం వద్దకు చేరుకున్నారు. పట్టు వస్త్రాలకు సంప్రదాయబద్ధంగా పూజలు నిర్వహించిన అనంతరం దేవస్థానం ధర్మకర్తల మండలి చక్రపాణి రెడ్డి, ఇఒ పెద్దిరాజు, అర్చక వేద పండితులు సంప్రదాయబద్ధంగా స్వాగతం పలికారు. ఆ తర్వాత స్వామివారికి, అమ్మవారికి పట్టు వస్త్రాలను సమర్పించారు. అనంతరం అమ్మవారి ఆలయ ప్రాంగణంలోని వేద ఆశీర్వచనం మండపంలో వీరికి వేద పండితులు వేద ఆశీర్వచనం పలికారు. శేష వస్త్రాలను, ప్రసాదలను, జ్ఞాపికను ఇఒ అందజేశారు. ఈ సందర్భంగా కాణిపాకం ఇఒ వెంకటేష్ మాట్లాడుతూ మల్లన్నకు పట్టు వస్త్రాలను సమర్పించడం తన అదృష్టమన్నారు.



పట్టువస్త్రాలు తీసుకొస్తున్న కాణిపాకం దేవస్థానం చైర్మన్, ఇఒ తదితరులు



అల్పాహారం పంపిణీ చేస్తున్న ఎ.రాజశేఖర్ తదితరులు

పాదయాత్రికులకు అల్పాహారం, మజ్జిగ పంపిణీ

ప్రజాశక్తి - పాములపాడు

మహాశివరాత్రి సందర్భంగా శ్రీశైలానికి కాలినడకన వెళ్లే భక్తులకు పాములపాడు మండల కేంద్రంలో పూసల శ్రీశైల నిత్యాన్నదాన సేవాసత్రం అధ్వర్యంలో మంగళవారం అల్పాహారం వితరణ, మజ్జిగ పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గౌరవాధ్యక్షుడు అకుతోట రాజశేఖర్, శ్రీశైల పూసల నిత్యాన్నదాన సేవా సంఘం అధ్యక్షుడు, కార్యదర్శులు నాయిని రామస్వామి, బత్తిని పెద్దస్వామి, బత్తిన రమణ రావు, నిత్యాన్నదానం సేవ సంఘం సభ్యులు, తెప్పలి పుల్లంరాజు, నాయిని మధు, అకుతోట ప్రసాద్, అకుతోట గోపాల్, అకుతోట వెంకటేశ్వరరావు, బత్తిన మనోహర్, టి.రమేష్, తెప్పలి వెంకటేశ్వరరావు, టి.రమణ పాల్గొని మాట్లాడారు. ప్రతి సంవత్సరం శ్రీశైలానికి కాలినడకన వెళ్లే భక్తులకు అల్పాహారం, భోజనం, మజ్జిగ వంటి కార్యక్రమాలు, అదేవిధంగా గత సంవత్సరం మెడికల్ క్యాంపు కూడా నిర్వహించామన్నారు. భక్తులకు తమ వంతు సేవా కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు తెలిపారు.

శ్రీశైలంలో ఉచిత బస్సులు ఏర్పాటు

ప్రజాశక్తి - శ్రీశైలం

మహాశివరాత్రి సందర్భంగా శ్రీశైల క్షేత్రంలో జరుగుతున్న బ్రహ్మోత్సవాలలో భక్తుల సౌకర్యార్థమై ఉచిత బస్సులు ఏర్పాటు చేసినట్లు దేవస్థానం ఇఒ పెద్దిరాజు మంగళవారం తెలిపారు. ఉచిత బస్సులు కైలాస ద్వారం, హటకేశ్వరం, పాలధార పంచదార, సాక్షి గణపతి, దేవస్థానం టోల్గేట్, టూరిస్ట్ బస్టాండ్, గణేష్ సదన్ యజ్ఞవాటిక వాహనాల పార్కింగ్ స్థలం, గో సంరక్షణ శాల, మల్లమ్మ కన్నీరు, ప్రైవేట్ సత్రాలు, దేవస్థానం అతిథి గహాలు, తదితర ఏరియాలకు నడుస్తాయని పేర్కొన్నారు.



మార్పులను సద్వినియోగం చేసుకోవాలి

- రాయలసీయ యూనివర్శిటీ రిజిస్ట్రార్ డాక్టర్ అంకన్న

ప్రజాశక్తి - నందికొట్కూరు టౌన్

ఆంధ్రప్రదేశ్ స్టేట్ కౌన్సిల్ ఆఫ్ హైయర్ ఎడ్యుకేషన్ డిగ్రీలో వ్యవస్థలో తీసుకువచ్చిన విప్లవాత్మకమైన మార్పులను విద్యార్థులందరూ సద్వినియోగం చేసుకొని జీవితంలో స్థిరపడాలని రాయలసీమ యూనివర్సిటీ రిజిస్ట్రార్ ప్రొఫెసర్ డాక్టర్ నాగుల అంకన్న సూచించారు. మంగళవారం నందికొట్కూరు పట్టణంలోని బసిరెడ్డి మెమోరియల్ డిగ్రీ కళాశాలలో జరిగిన స్పార్కిల్ ఫెస్టివల్ కార్యక్రమానికి ముఖ్యఅతిథిలుగా డాక్టర్ నాగుల అంకన్న, నందికొట్కూరు మున్సిపల్ చైర్మన్ దాసి సుధాకర్ రెడ్డి హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విద్యార్థులు ఉన్నత లక్ష్యంతో చదివి జీవితంలో స్థిరపడాలని, చదివిన కళాశాలకు, ఉపాధ్యాయులకు తల్లిదండ్రులకు, గ్రామానికి మంచి పేరు తేవాలని కోరారు. కళాశాల చైర్మన్ సూదిరెడ్డి శ్రీధర్ రెడ్డి మాట్లాడుతూ విద్యార్థులు క్రమశిక్షణతో విద్యనభ్యసించాలని, అలా చేసినప్పుడే జీవితంలో దేనినైనా సాధించవచ్చని సూచించారు. కళాశాల కరస్పాండెంట్ సత్యనారాయణ మాట్లాడుతూ కళాశాలలో విద్యార్థులకు చదువుతో పాటు క్రీడలు, జాబ్ మేళా, సాంస్కతిక కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో కళాశాల ప్రెసిడెంట్ డాక్టర్ శ్రీనివాసరెడ్డి, డైరెక్టర్స్ పుల్యాల రామచంద్రారెడ్డి, సూది రెడ్డి రమేష్ రెడ్డి, బద్దుల శ్రీకాంత్, పెరుమాళ్ళ శ్రీనాథ్, సరళ దేవి, ప్రిన్సిపల్ జాన్ ఎలీషా బాబు, అధ్యాపక బృందం, విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు.



రిజిస్ట్రార్ డాక్టర్ అంకన్నను సత్కరిస్తున్న కళాశాల యాజమాన్యం

విఎఎపై చర్యలు తీసుకోవాలి : కౌలు రైతు సంఘం

ప్రజాశక్తి - ఆత్మకూరు

రైతుల పంటలను నమోదు చేయకుండా, చేతికొచ్చిన పంటలను ఆర్‌బికెల ద్వారా కొనుగోలు చేయకుండా ఇబ్బందులకు గురి చేస్తున్న నల్ల కాలువ గ్రామం అగ్రికల్చర్ అసిస్టెంట్ అధికారిపై చర్యలు తీసుకోవాలని ఎపి కౌలు రైతు సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి సుధాకర్ డిమాండ్ చేశారు. మంగళవారం నల్లకాల్వ గ్రామ రైతులతో కలిసి ఆయన అగ్రికల్చర్ ఏడిఏ, ఏవో, ఎంపీడీవో, గ్రామ సచివాలయ సెక్రెటరీలకు ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నల్ల కాలువ గ్రామ పంచాయతీ పరిధిలో ఆర్‌బికెలో పని చేస్తున్న గ్రామ వ్యవసాయ సహాయకురాలు రైతులు, చిన్న, సన్న కారు, కౌలు రైతుల మొదటి పంట, రెండో పంటని ఈకేవైసీ నమోదు చేయడంతో ప్రభుత్వ పథకాలు అందక నష్టపోతున్నారని తెలిపారు. గ్రామ విఏఏ రైతులు వేసిన పంట పొలాలు చూడకుండా, ఫీల్డ్ తిరగకుండా వాలంటీర్ల ద్వారా అసంపూర్తి సమాచారంతో కొద్దిమందివి మాత్రమే నమోదు చేస్తున్నారని చెప్పారు. పంటలు నమోదు చేయలేదని అడిగిన రైతులపై అగ్రికల్చర్ అసిస్టెంట్ దుర్భాషలాడుతూ ఇబ్బందులకు గురి చేస్తుందన్నారు. తక్షణమే ఉన్నతాధికారులు నల్లకాలువ విఏఏపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో రైతులు శ్రీనివాసులు, ఆశీర్వాదం, కృష్ణమోహన్, నాగ స్వామి నాయక్ తదితరులు పాల్గొన్నారు.



ఎంపిడిఒకు వినతిపత్రం అందిస్తున్న నాయకులు, రైతులు

అర్హులందరికీ ప్రభుత్వ పథకాలు

- గ్రామాల అభివృద్ధే వైసిపి లక్ష్యం
- నందికొట్కూరు వైసిపి అభ్యర్థి డాక్టర్ దారా సుధీర్

ప్రజాశక్తి - పాములపాడు

గత ఐదు సంవత్సరాలలో అర్హులైన ప్రతి ఒక్కరికీ పార్టీలకతీతంగా ప్రభుత్వ పథకాలను ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి అందిచారని, స్వయాన వారి అకౌంట్లో పథకాల సొమ్మును జమ చేశాని నందికొట్కూరు వైసిపి అభ్యర్థి డాక్టర్ దారా సుధీర్ అన్నారు. మంగళవారం మండలంలోని జూటూరు గ్రామంలో వైసీపీ మండల అధ్యక్షులు జి.రామలింగేశ్వర్ రెడ్డి ఆధ్వర్యంలో పరిచయ కార్యక్రమాన్ని నిర్వహించారు. అనంతరం దారా సుధీర్ జూటూరు గ్రామంలో, మజరా గ్రామం కోల్స్ ఆనందపురంలో ప్రతి ఇంటింటికి తిరిగి ప్రజలకు ప్రభుత్వ పథకాలను వివరించారు. ఆయన మాట్లాడుతూ సచివాలయాల ద్వారా ప్రజలకు నేరుగా ఇంటి వద్దకే సేవల అందుతున్నాయని తెలిపారు. ప్రజల అభివృద్ధే జగనన్న లక్ష్యమని, రానున్న ఎన్నికల్లో మళ్లీ జగనన్న దీవించాలని కోరారు. కోల్స్ ఆనందపురానికి సుదీర్ఘకాలంగా బ్రిడ్జి సమస్య ఉందని, తాను ఎమ్మెల్యే అయిన వెంటనే పరిష్కరిస్తానని గ్రామ ప్రజలకు హామీనిచ్చారు. ఈ కార్యక్రమంలో వైసీపీ మండల అధ్యక్షుడు జి. రామలింగేశ్వర రెడ్డి, మండల కార్యదర్శి నాయిని మధుసూదన్ రావు, జూటూరు గ్రామ సర్పంచ్ నాయిని సావిత్రమ్మ, మండల వైస్ ప్రెసిడెంట్ మాలిక్ భాష, నాయకులు విజయసింహారెడ్డి, ప్రతాపరెడ్డి, మద్దూర్ సొసైటీ చైర్మన్ కృష్ణారెడ్డి, సొసైటీ చైర్మన్ చౌడయ్య, బాలేశ్వర్ రెడ్డి, సమ్మద్, సర్పంచులు కోట్ల చంద్రారెడ్డి, రామస్వామి, వరప్రసాద్, చింతల నారాయణ, ఎంపిటిసి సురేష్, సొసైటీ డైరెక్టర్లు గోపాల్, బాల సుబ్బారెడ్డి, నాయకులు ఉపేంద్ర, మద్దిలేటి, మండల యూత్ అధ్యక్షులు చరణ్ కుమార్, నాయకులు జబ్బారు, అంబయ్య, మహమ్మద్ గని, కమలాకర్, మహానంది రెడ్డి, భూషణం, స్వామి దాసు, నరసింహులు, బాలునాయక్, హుస్సేన్, పుల్లయ్య, జనార్ధన్ తదితరులు పాల్గొన్నారు.

ఇల్లు కాలిన బాధిత కుటుంబానికి ఆర్థిక సహాయం

జూటూరు గ్రామంలో గుడిసె పూర్తిగా కాలిపోయి సర్వం కోల్పోయిన జనార్దన్ గౌడ్‌కు రూ. 10 వేలు దార సుధీర్ ఆర్థిక సహాయం అందజేశారు. ప్రభుత్వం నుండి అన్ని విధాలా ఆదుకుంటామని భరోసానిచ్చారు.



పరిచయ కార్యక్రమంలో భాగంగా జూటూరులో ప్రతి ఇంటికి తిరుగుతున్న ధారా సుధీర్

మహా శివరాత్రికి 165 బస్సు సర్వీసులు

- ఆర్‌టిసి జిల్లా అధికారి రజియా సుల్తానా

ప్రజాశక్తి - నంద్యాల కలెక్టరేట్



మహా శివరాత్రి సందర్భంగా శైవక్షేత్రలకు వెళ్లే భక్తులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా నంద్యాల డిపో నుండి ప్రత్యేక బస్సు సర్వీసులు పెంచినట్లు ఆర్‌టిసి జిల్లా అధికారి రజియా సుల్తానా తెలిపారు. మంగళవారం స్థానిక క్రాంతి నగర్లో ఉన్న డిపిటిఒ కార్యాలయంలో ఆమె ప్రజాశక్తితో మాట్లాడారు. ఈ నెల 8న మహాశివరాత్రి సందర్భంగా రద్దీని దృష్టిలో ఉంచుకొని 165 బస్సు సర్వీసులు పుణ్యక్షేత్రాలకు తిప్పుతున్నట్లు తెలిపారు. 95 బస్సులు నంద్యాల డిపో నుండి, మరో 70 బస్సు సర్వీసులు నడుపుతున్నట్లు చెప్పారు. రిలీఫ్ టీంలు, మొబైల్ రిలీఫ్ టీంలు ఏర్పాటు చేశామన్నారు. నంద్యాల చుట్టుపక్కల శైవ క్షేత్రాలతో పాటు శ్రీశైలం, మహానంది, యాగంటి, బ్రహ్మగుండం, బోగేశ్వరం, రుద్రకోడూరు, ఓంకారం, కొలనుభారతి తదితర ప్రాంతాలకు బస్సు సర్వీసులు నడుపుతున్నట్లు తెలిపారు. ట్రాఫిక్ జామ్ కాకుండా టీం ఏర్పాటు చేసినట్లు చెప్పారు. గతంలోలాగే ఈసారి కూడా అదే చార్జీలు వసూలు చేస్తున్నట్లు పేర్కొన్నారు. ప్రతి పౌర్ణమి రోజు నంద్యాల నుండి అరుణాచలంకు బస్సు సౌకర్యం ఉంటుందని, శివరాత్రి సందర్భంగా నాన్ ఏసీ స్లీపర్ బస్సు ఏర్పాటు చేశామన్నారు. కార్గో కౌంటర్‌లు ఏర్పాటు చేశామని, 4 చోట్ల వారి ఇస్తే బుక్ చేసిన ప్రాంతానికి చేరవేస్తారన్నారు. ప్రయాణికులు ప్రయివేట్ వాహనాలలో కాకుండా ప్రభుత్వ బస్సులో ప్రయాణం చేసి సురక్షితంగా గమ్యం చేరుకోవాలని భక్తులకు సూచించారు.

శ్రీశైలం, బ్రహ్మగుండంకు ప్రత్యేక బస్సులు

- ఆర్‌టిసి డోన్ డిపో మేనేజర్ ఎం.శశి భూషణ్

ప్రజాశక్తి - డోన్



శ్రీశైలం, బ్రహ్మగుండం క్షేత్రాలకు డోన్ డిపో నుండి ప్రత్యేక బస్సులు నడుపుతున్నట్లు డిపో మేనేజర్ ఎం.శశి భూషణ్ తెలిపారు. మంగళవారం ఆయన మాట్లాడుతూ మహాశివరాత్రి సందర్భంగా డోన్ డిపో నుండి శ్రీశైలంకు 10 ప్రత్యేక బస్సులు ఈ నెల 6వ తేదీ నుండి 9వ తేదీ వరకు డోన్‌లో ఉదయం 5 గంటల నుండి మధ్యాహ్నం రెండు గంటల వరకు అరగంటకు ఒకటి చొప్పున తిప్పుతున్నట్లు తెలిపారు. డోన్ నుండి శ్రీశైలంకు చార్జీ ఒకరికి రూ. 400, కర్నూల్ నుండి రూ. 350 సాధారణ చార్జీగా నిర్ణయించినట్లు చెప్పారు. బ్రహ్మగుండం వెళ్ళు భక్తులకు వెల్దుర్తి నుండి మహాశివరాత్రి 8వ తేదీన 10 బస్సులు, 10వ తేదీ తేరు రోజున 10 బస్సులు నడపనున్నట్లు చెప్పారు. ఈ అవకాశాన్ని భక్తులు, ప్రయాణికులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఆర్టీసీ బస్సులలో ప్రయాణించి క్షేమంగా గమ్యస్థానాలు చేరుకోవాలని కోరారు.



ఆరోగ్యశ్రీ కార్డులు అందజేస్తున్న డిఎంహెచ్ఓ

పల్స్ పోలియో ఇంటింటి సర్వే

ప్రజాశక్తి - నంద్యాల రూరల్ : జాతీయ పల్స్ పోలియో కార్యక్రమంలో భాగంగా మూడవ రోజు ఇంటింటికి వెళ్లి సర్వే చేసినట్లు మెడికల్ అధికారి డాక్టర్ షహలం పేర్కొన్నారు. నంద్యాల మండలం చాపిరేవుల ప్రాథమిక ఆరోగ్య కేంద్ర పరిధిలోని పోలూరు గ్రామంలో మంగళవారం పల్స్ పోలియో ఇంటింటి సర్వే కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ వెంకటరమణ పరిశీలించారు. ఇంటింటికి వెళ్లి అప్పుడే పుట్టిన బిడ్డలు మొదలుకొని ఐదు సంవత్సరాల పిల్లలందరికీ పోలియో చుక్కలు వేశారా లేదా అని అడిగి తెలుసుకొన్నారు. ప్రతి కుటుంబానికి ఆరోగ్యశ్రీ కార్డులు అందజేశారు. కార్యక్రమంలో చాపిరేవుల ప్రాథమిక ఆరోగ్య కేంద్రం సూపర్వైజర్ బేబీ కుమారి, క్లస్టర్ వైద్య అధికారి సుధా, పంచాయతీ కార్యదర్శి లక్ష్మయ్య, ఏఎన్ఎం జెన్నీ, ఆశ కార్యకర్తలు పాల్గొన్నారు.

పోలింగ్ కేంద్రాలను పరిశీలించిన ఆర్‌డిఒ

ప్రజాశక్తి - చాగలమర్రి : మండలంలోని ముత్యాలపాడు, గొడిగనూరు, శెట్టివీడు, చిన్నవంగలి గ్రామాల్లోని పోలింగ్ కేంద్రాలను నంద్యాల ఆర్‌డిఓ మల్లికార్జున రెడ్డి మంగళవారం పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండలంలో సమస్యాత్మక పోలింగ్ కేంద్రాలను గుర్తించామన్నారు. ఈ కేంద్రాల వద్ద పోలింగ్ రోజు కేంద్ర సాయుధ బలగాలతో బందోబస్తు ఏర్పాటు చేస్తామన్నారు .అన్ని పోలింగ్ కేంద్రాల వద్ద మౌళిక వసతులు కల్పించేందుకు చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. కార్యక్రమంలో డిటి విజయ్ కుమార్, విఆర్‌ఓలు, సచివాలయాల కార్యదర్శులు, బిఎల్ఓలు పాల్గొన్నారు.

ఇంటర్ పరీక్షలకు 10,629 మంది విద్యార్థులు హాజరు

ప్రజాశక్తి - నంద్యాల కలెక్టరేట్ : జిల్లాలో మంగళవారం జరిగిన ఇంటర్మీడియట్ ద్వితీయ సంవత్సరం ఇంగ్లీష్-2 పరీక్షకు జనరల్ 10,249 మంది విద్యార్థులకు గాను 9,698 మంది విద్యార్థులు హాజరయ్యారు. 551మంది విద్యార్థులు గైర్హాజరయ్యారు. అలాగే ఒకేషనల్ మొత్తం 1,002 మందికి గాను 931 మంది రాయగా 71 మంది విద్యార్థులు గైర్హాజరయినట్లు డివిఈఓ సునీత తెలిపారు. మాల్ ప్రాక్టీస్ జరగలేదని, ప్రశాంతంగా పరీక్షలు జరిగినట్లు పేర్కొన్నారు.

ఉచిత కంటి వైద్య శిబిరం

ప్రజాశక్తి - పగిడ్యాల : పగిడ్యాల గ్రామంలో కర్నూల్ అమీలియా హాస్పిటల్ ఆధ్వర్యంలో మంగళవారం ఉచిత కంటి వైద్య శిబిరాన్ని నిర్వహించారు. ఉచిత కంటి వైద్య శిబిరాన్ని మాజీ జెడ్పిటిసి పుల్యాల నాగిరెడ్డి, సర్పంచు పెరుమాళ్ళ శేషన్న ప్రారంభించారు. హాస్పిటల్ వైద్య సిబ్బంది ప్రజలకు కంటి పరీక్షలు చేసి మందులు పంపిణీ చేశారు. కంటి ఆపరేషన్ అవసరమైన వారికు వైయస్సార్ ఆరోగ్యశ్రీ ద్వారా ఉచిత కంటి వైద్య ఆపరేషన్లు చేయించనున్నారు. కార్యక్రమంలో అమీలియా హాస్పిటల్ క్యాంప్ ఇన్చార్జి నాగేశ్వరరావు, వార్డు మెంబర్ సాంబ, సుధాకర్, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.



కంటి వైద్య శిబిరాన్ని ప్రారంభించిన మాజీ జెడ్పిటిసి పుల్యాల నాగిరెడ్డి

టిడిపితోనే రాష్ట్రాభివృద్ధి సాధ్యం : మాజీ ఎమ్మెల్యే



భవిష్యత్తు గ్యారెంటీ కరపత్రాలను పంపిణీ చేస్తున్న మాజీ ఎమ్మెల్యే బీసీ జనార్దన్ రెడ్డి

ప్రజాశక్తి - బనగానపల్లె

తెలుగుదేశం పార్టీతోనే రాష్ట్ర అభివృద్ధి సాధ్యమని మాజీ ఎమ్మెల్యే బీసీ జనార్దన్ రెడ్డి పేర్కొన్నారు. మంగళవారం నియోజకవర్గంలోని కోవెలకుంట్ల పట్టణంలోని స్వామి నగర్‌లో మాజీ ఎమ్మెల్యే బాబు ష్యూరిటీ-భవిష్యత్తు గ్యారెంటీ కార్యక్రమాన్ని నిర్వహించారు. మాజీ ఎమ్మెల్యే ఇంటింటికి తిరిగి చంద్రబాబు ప్రకటించిన సూపర్ సిక్స్ పథకాలను వివరిస్తూ, భవిష్యత్తు గ్యారెంటీ కరపత్రాలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఐదేళ్లలో రాష్ట్రాన్ని ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి పూర్తిగా భ్రష్టుపట్టించారని విమర్శించారు. రాష్ట్రంలో ఆదాయం పెరగలేదని, ఉద్యోగాలు కల్పన జరగలేదని మండిపడ్డారు. రెండు నెలల పాటు రాష్ట్ర భవిష్యత్తు కోసం ప్రజలందరూ కలిసికట్టుగా పని చేసి ఈ అసమర్థ ముఖ్యమంత్రిని ఇంటికి పంపాలని కోరారు. కార్యక్రమంలో టిడిపి రాష్ట్ర కార్యదర్శి గడ్డం రామకృష్ణారెడ్డి, మార్కెట్ యార్డు మాజీ చైర్మన్ గడ్డం నాగేశ్వర రెడ్డి, మండల అధ్యక్షులు అమడాల మద్దిలేటి, నాయకులు మురళి, రాజశేఖర్, టిడిపి, జనసేన నాయకులు కార్యకర్తలు, ప్రజలు పాల్గొన్నారు. **బేతంచెర్ల :** రాష్ట్రంలో అన్ని వర్గాల ప్రజలకు సంక్షేమం, అభివృద్ధి పరిపాలన అందించడం టిడిపికే సాధ్యమని డోన్ నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి కోట్ల జయ సూర్య ప్రకాశ్ రెడ్డి తనయుడు కోట్ల రాఘవేంద్ర రెడ్డి అన్నారు. మండలంలోని బుగ్గానిపల్లి గ్రామంలో బాబు ష్యూరిటీ-భవిష్యత్తుకు గ్యారెంటీ కార్యక్రమం మాజీ జెడ్పిటిసి బుగ్గన ప్రసన్న లక్ష్మి, మండల కన్వీనర్ ఉన్నం ఎల్ల నాగయ్య ఆధ్వర్యంలో నిర్వహించారు. సందర్భంగా కోట్ల రాఘవేంద్ర రెడ్డి, పోలూరు వెంకటేశ్వర రెడ్డి, ప్రసన్న లక్ష్మి, ఎల్ల నాగయ్య తదితరులు గడపగడపకు తిరిగి ప్రజలతో మాట్లాడారు. రాబోయే ఎన్నికల్లో డోన్ నియోజకవర్గంలో టిడిపి నుండి పోటీ చేస్తున్న ఎమ్మెల్యే అభ్యర్థి కోట్ల సూర్య ప్రకాశ్ రెడ్డిని అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో టిడిపి నియోజకవర్గ ముఖ్య సలహాదారు ఎరుకల చెరువు శివ, పోలూరు రాఘవరెడ్డి, శ్రీనివాస్ రెడ్డి, సుధాకర్ రెడ్డి, కెవి సుబ్బారెడ్డి, టైలర్ రాముడు, రాష్ట్ర క్రిస్టియన్ అధ్యక్షుడు మేకల నాగరాజు, నియోజకవర్గం ఎస్సీ సెల్ అధికార ప్రతినిధి రూబెన్, లోకేష్ గౌడ్, మోహన్ గౌడ్, మంచినీళ్ల సుమంత్, రామవరం శివ, చెన్నయ్య, బాలాజీ, సుధాకర్ తదితరులు పాల్గొన్నారు. **నంద్యాల కలెక్టరేట్ :** రాష్ట్రంలో పరిశ్రమలు నెలకొల్పడంలో వైసిపి ప్రభుత్వం ఘోరంగా విఫలమైందని టిడిపి జిల్లా ప్రధాన కార్యదర్శి ఎన్ఎండి ఫిరోజ్ అన్నారు. నంద్యాల పట్టణంలోని నూనపల్లెలోని నివర్తి నగర్‌లో ఆయన నంద్యాల పర్యటించారు. 29వ వార్డు ఇంచార్జ్ మంజుల సుబ్బరాయుడు , మాజీ కౌన్సిలర్ వాకా శివశంకర్ యాదవ్ ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో ఎన్ఎండి ఫిరోజ్ పాల్గొని ఇంటింటికి వెళ్లి చంద్రబాబు అధికారంలోకి వస్తే అమలు చేస్తామన్న సూపర్ సిక్స్ పథకాలను వివరించారు. రాష్ట్రంలో పరిశ్రమలు ఏర్పాటు చేయకపోవడంతో చదువుకున్న యువత నిరుద్యోగులుగా మిగిలిపోతున్నారని, వారికి ఉపాధి కల్పించడంలో వైసీపీ ఘోరంగా విఫలమైందన్నారు. చంద్రబాబుతోనే రాష్ట్ర అభివృద్ధి సాధ్యమన్నారు. కార్యక్రమంలో టిడిపి నాయకులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న కోట్ల రాఘవేంద్ర రెడ్డి

నిష్పక్షపాతంగా ఎన్నికల విధులు : కలెక్టర్

ప్రజాశక్తి - నంద్యాల కలెక్టరేట్

రానున్న సార్వత్రిక ఎన్నికల విధులను నిష్పక్షపాతంగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ కె.శ్రీనివాసులు సంబంధిత అధికారులను ఆదేశించారు. మంగళవారం కలెక్టరేట్‌లోని వైయస్సార్ సెంటినరీ హాల్లో ఎన్నికల సమర్థవంత నిర్వహణపై రిటర్నింగ్ అధికారులు, సహాయ రిటర్నింగ్ అధికారులు, అసెంబ్లీ నియోజకవర్గాల మాస్టర్ ట్రైనర్లు, సెక్టోరియల్ అధికారుల శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ భారత ఎన్నికల సంఘం సూచించిన నిబంధనలను ఉల్లంఘించకుండా తూచా తప్పక అమలుపరుస్తూ రాబోయే ఎన్నికల పోలింగ్ ప్రక్రియను సమర్థవంతంగా నిర్వహించేందుకు సంసిద్ధం కావాలన్నారు. ఎన్నికల విధులకు సంబంధించి ఎలాంటి మినహాయింపులు ఉండవని, అప్పగించిన పనుల్లో ఏమాత్రం అలక్ష్యం చేసినా సంబంధిత అధికారులపై కఠిన చర్యలు తప్పవని స్పష్టం చేశారు. కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ టి.రాహుల్ కుమార్ రెడ్డి, జిల్లా రెవెన్యూ అధికారి ఎ.పద్మజ, మున్సిపల్ కమిషనర్ నిరంజన్ రెడ్డి, నంద్యాల, ఆత్మకూరు, డోన్ ఆర్‌డిఒలు తదితరులు పాల్గొన్నారు.

ఇద్దరికి జైలు, జరిమానా


ప్రజాశక్తి - మహానంది

మహానంది మండలం తిమ్మాపురం బస్టాండ్ వద్ద మద్యం సేవించి వాహనాన్ని అతివేగంగా నడుపుతూ, వాహనదారులకు, ప్రజలకు ఆటంకం కలిగిస్తున్న ఇద్దరు వ్యక్తులకు నంద్యాల సెకండ్ క్లాస్ మెజిస్ట్రేట్ జైలు శిక్ష, జరిమానా విధించినట్లు ఎస్సై నాగేంద్రప్రసాద్ తెలిపారు. మంగళవారం ఎస్ఐ మాట్లాడుతూ నంద్యాల టౌన్‌కు చెందిన ఎమ్. గురు బాబు, ఎమ్.శ్రావణ్‌లు శుక్రవారం మద్యం సేవించి వాహనం అతివేగంగా నడుపుతూ, రోడ్డుకు అడ్డంగా నిలబెట్టి ప్రజలకు ఆటకం కలిగిస్తూ, భయభ్రాంతులకు గురి చేస్తున్నారని తిమ్మాపురం బస్టాండ్ వద్ద టీ కొట్టు నడిపే మద్దూరు సుధాకర్, అబ్బీపురం షేక్ మాబున్నిలు ఫిర్యాదు చేశారన్నారు. ఈ మేరకు ఇద్దరు వ్యక్తులపై కేసు నమోదు చేసి కోర్టులో హాజరు పరచగా, నంద్యాల సెకండ్ క్లాస్ మెజిస్ట్రేట్ 20 రోజులు జైలు శిక్ష, 200 రూపాయలు జరిమానా విధించారని పేర్కొన్నారు.

రఘువీరారెడ్డిని కలిసిన ఆళ్లగడ్డ నాయకులు

ప్రజాశక్తి - ఆళ్లగడ్డ

కాంగ్రెస్ పార్టీ నంద్యాల పార్లమెంట్ జిల్లా అధ్యక్షులు జె.లక్ష్మి నరసింహ యాదవ్ ఆశీస్సులతో మంగళవారం ఆళ్లగడ్డ సమన్వయ కర్త బరగోడ్ల హుస్సేన్ బాష సిడబ్ల్యుసి సభ్యులు రఘువీరారెడ్డిని మంగళవారం మర్యాద పూర్వకంగా కలిశారు. అనంతపురం జిల్లా నీలకంఠపురం గ్రామంకు వెళ్లి రఘువీరారెడ్డికి శాలువా, పూల బొకే ఇచ్చి సన్మానించారు. ఈ సందర్భంగా రఘువీరారెడ్డి ఆళ్లగడ్డ నియోజకవర్గ పరిస్థితులను అడిగి తెలుసుకున్నారు. ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీని ప్రజల్లోకి విస్తృతంగా తీసుకెళ్లాలని, వచ్చేది కాంగ్రెస్ ప్రభుత్వమేనన్నారు. ఈ సందర్భంగా హుస్సేన్ బాష మాట్లాడుతూ ఆళ్లగడ్డ కాంగ్రెస్ టికెట్ విషయంలో రఘువీరారెడ్డి తనకు భరోసా ఇచ్చారన్నారు. అనంతరం హుస్సేన్ బాష నీలకంఠపూరంలో వెలసిన నీలకంటేస్వర స్వామికి ప్రత్యేక పూజలు చేశారు. అలాగే పెనుగొండలో బాబపకృద్దీన్ స్వామిని దర్శించుకున్నారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సిరివెళ్ల మండల అధ్యక్షులు పసుపులేటి లక్ష్మి నరసింహుడు, నూర్ మహమ్మద్ తదితరులు పాల్గొన్నారు.



రఘువీరారెడ్డిని కలిసిన బరగోడ్ల హుస్సేన్ బాషా

ఆత్మకూరులో నంద్యాల ఎమ్మెల్యే ఫ్లెక్సీలు

ప్రజాశక్తి - ఆత్మకూర్

ఆత్మకూరు పట్టణంలో మంగళవారం తెల్లవారు జామున ఆర్అండ్‌బి గెస్ట్ హౌస్ వద్ద నంద్యాల ఎమ్మెల్యే శిల్పా రవిచంద్ర కిషోర్ రెడ్డి పేరుతో సిద్ధం ఫ్లెక్సీ ప్రజలకు దర్శనమిచ్చింది. ఆత్మకూర్ పట్టణంలోని నంద్యాల టర్నింగ్ వద్ద, నల్ల కాల్వ గ్రామ సమీపంలోనూ ఇలాంటి ఫ్లెక్సీలు ఏర్పాటు చేశారు. ఈ ఫ్లెక్సీలు చూసిన ప్రజలు శ్రీశైల నియోజవర్గ వైసిపి అభ్యర్థిగా శిల్పా రవిచంద్ర కిషోర్ రెడ్డి రానున్నారా అని చర్చించుకుంటున్నారు. శ్రీశైలం నియోజకవర్గం శాసనసభ్యులు శిల్పా చక్రపాణి రెడ్డి నంద్యాల పార్లమెంట్ వైసిపి అభ్యర్థిగా వెళ్లే అవకాశాలు ఉన్నాయని గతం నుండి నియోజకవర్గంలో పెద్ద ఎత్తున చర్చ కొనసాగుతోంది. ఈ తరుణంలోనే ఆత్మకూరు పట్టణంలో నంద్యాల ఎమ్మెల్యే ఫ్లెక్సీలు ఏర్పాటు చేయడం రాజకీయ చర్చకు దారి తీస్తుంది. ఆర్ఎంపీ గెస్ట్ హౌస్ వద్ద ఏర్పాటు చేసిన శిల్పా రవిచంద్ర కిషోర్ రెడ్డి ఫ్లెక్సీని ఉదయం 8 గంటలలోపే తొలగించారు. వీటిని ఎవరు తొలగించారన్న విషయంపై కూడా సరైన సమాధానం దొరకడం లేదు. ఏదేమైనప్పటికీ శ్రీశైలం నియోజవర్గ కేంద్రమైన ఆత్మకూరులో నంద్యాల ఎమ్మెల్యే ఫ్లెక్సీ ఏర్పాటు రాజకీయంగా కలకలం రేపింది.



ఆత్మకూరులోని ఆర్అండ్‌బి గెస్ట్ హౌస్ వద్ద ఏర్పాటు చేసిన నంద్యాల ఎమ్మెల్యే ఫ్లెక్సీ

ఘనంగా ధ్వజస్తంభ, విగ్రహ ప్రతిష్ట వేడుకలు

ప్రజాశక్తి - రుద్రవరం

మండలంలోని ఆలమూరు గ్రామంలో కొలువైన లక్ష్మీదేవి, చెన్నకేశవ, లక్ష్మీ నరసింహ స్వామి ధ్వజ స్తంభ విగ్రహ ప్రతిష్ట వేడుకలు మంగళవారం ఘనంగా ప్రారంభమయ్యాయి. ఈ వేడుకలు మూడురోజుల పాటు జరగనున్నాయి. ఆలయ కార్య నిర్వహణ అధికారి సాయి జయచంద్ర రెడ్డి ఆధ్వర్యంలో సచివాలయ కన్వీనర్ పాణ్యం నాగేష్, సర్పంచ్ పాణ్యం లక్ష్మీదేవి, దేవాలయ కమిటీ చైర్మన్ శూలం ప్రభాకర్ తదితరులు వేడుకల్లో పాల్గొని పూజలు చేశారు. కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు, గ్రామ పెద్దలు, ప్రజలు పాల్గొన్నారు.



పూజల్లో పాల్గొన్న చైర్మన్, సర్పంచి తదితరులు

గువ్వలకుంట్లలో వీధి కుక్కల స్వైర్వ విహారం

- మూడు రోజుల వ్యవధిలో పది మందిపై దాడి

ప్రజాశక్తి - కొత్తపల్లి

కొత్తపల్లి మండలం గువ్వలకుంట్ల గ్రామంలో వీధి కుక్కలు స్వైర్వ విహారం చేస్తున్నాయి. గత మూడురోజుల వ్యవధిలో వీధి కుక్కలు 10 మందికి పైగా దాడి చేసి గాయపరిచాయి. గ్రామంలో కుక్కల బెడదను తగ్గించాలని గ్రామస్తులు వెంకటయ్య, రవి, చంద్రబాబులు, రమేష్, చిన్నబాబు, కళ్యాణ్‌లు అధికారులను కోరారు. మంగళవారం గ్రామంలో బోయ వెంకటసుబ్బయ్య మంచినీటి కోసం వెలుతుండగా జంగమయ్య ఇంటి సమీపంలో కుక్కలు వచ్చి దాడి చేసి కాళ్లకు రక్తగాయాలు చేశాయి. గ్రామంలో ఉన్న చిన్నారులు మొదలుకొని వృద్ధులు, మహిళలు సైతం పనుల నిమిత్తం వీధుల వెంట వెళ్లాలంటే గుంపులు గుంపులుగా ఉన్న కుక్కలను చూసి భయాందోళనకు గురవుతున్నారు. ఏ వీధిలో చూసిన కుక్కలే దర్శనమిస్తూ ప్రజలపైకి దాడి చేసేందుకు వస్తుండడంతో గ్రామస్తులు భయాందోళన చెందుతున్నారు. చిన్నారులు సైతం పాఠశాలలకు వెళ్లేటప్పుడు దుకాణాలకు వెళ్లి తినుబండారాలు తీసుకొస్తున్న సమయంలో దాడి చేసిన సంఘటనలు ఉన్నాయి. కొంత మంది గ్రామస్తులు సచివాయలంలో తెలిపితే, అది తమ పరిధిలో లేదని, పశుసంవర్ధక శాఖ పరిధిలోకి వస్తుందని అధికారులు చెబుతున్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి కుక్కల బెడదను తగ్గించాలని గ్రామస్తులు కోరుతున్నారు.



కుక్క కాటుతో గాయపడిన వ్యక్తి

కత్తిదాడిలో గాయపడిన మహిళ మృతి

- నిందితుడికి కఠిన శిక్ష పడేలా చర్యలు తీసుకుంటాం : ఎస్ఐ

ప్రజాశక్తి - అవుకు : అవుకు పట్టణంలోని బస్టాండ్ వద్ద భార్య కుమారిపై భర్త రంగస్వామి సోమవారం కత్తితో దాడి చేసిన ఘటనలో తీవ్రంగా గాయపడిన కుమారి (32) మంగళవారం మృతి చెందింది. నందివర్గం ఎస్ఐ తిరుపాల్ పోలీస్ సిబ్బందితో కలిసిఘటన జరిగిన ప్రాంతాన్ని క్షుణ్ణంగా పరిశీలించారు. అక్కడ పడిన్న రక్తపు మరకలు, తల వెంట్రుకలు, మృతురాలు కుమారికి చెందిన పాదరక్షలను స్వాధీనం చేసుకున్నారు. పట్టపగలు బస్టాండ్ రద్దీగా ఉండే ప్రాంతంలో భార్యపై భర్త అమానుషంగా దాడి చేయడం దారుణమని, నిందితుడు రంగస్వామికి కఠిన శిక్ష పడేలా అన్ని చర్యలు తీసుకుంటున్నట్లు ఎస్సై తెలిపారు.

అభివృద్ధి పనులు ప్రారంభం

ప్రజాశక్తి - మహానంది : మహానంది మండలంలోని పలు గ్రామాల్లో చేపట్టిన అభివృద్ధి పనులను శ్రీశైలం ఎమ్మెల్యే శిల్పా చక్రపాణి రెడ్డి మంగళవారం ప్రారంభించారు. మసీదుపురం, సీతారామాపురం, గోపవరం, బసాపురం, మహానంది, అబ్బీపురం, బుక్కాపురం గ్రామాల్లో వైఎస్ఆర్ గ్రామీణ ఆరోగ్య కేంద్రం, రైతు భరోసా కేంద్రం, ప్రభుత్వ గౌడన్లు, వాటర్ ప్లాంటు, వాటర్ ట్యాంక్‌లను ప్రారంభించారు. అలాగే మహానందిలోని కుమ్మరి శాలివాహన కళ్యాణ మండపం నందు మండలంలోని జగనన్న కాలనీ లబ్ధిదారులకు, మంజూరయిన నివాస రిజిస్ట్రేషన్ పత్రాలను ఎమ్మెల్యే అందజేశారు. అనంతరం మహానంది మండలం వైసిపి బూత్ కన్వీనర్లు, కో- కన్వీనర్లతో ఎమ్మెల్యే సమావేశం నిర్వహించారు. కార్యక్రమంలో వైసిపి శ్రీశైలం నియోజకవర్గం సమన్వయకర్త శిల్పా భువనేశ్వర్ రెడ్డి, తహసిల్దార్ రామచంద్రుడు, డిప్యూటీ తాహసిల్దార్ శ్రీనివాసులు, జెడ్పిటిసి మహేశ్వర్ రెడ్డి, ఎంపీడీవో శివ నాగజ్యోతి తదితరులు పాల్గొన్నారు.




ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే శిల్పా చక్రపాణి రెడ్డి

టిడిపి నాయకులు వైసిపిలో చేరిక

ప్రజాశక్తి - బనగానపల్లె

మండలంలోని చెరువుపల్లె గ్రామానికి చెందిన 14 కుటుంబాలు టిడిపిని వీడి ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి సమక్షంలో వైసిపిలో మంగళవారం చేరారు. వైసిపిలో చేరిన చెరువుపల్లె గ్రామానికి చెందిన టిడిపి నాయకులు ఆంజనేయులు, మద్దిలేటి, అబ్బాస్, ఎల్లయ్య, పేత్రు, భూపాల్, హుస్సేన్ బాషా, మద్దయ్య, రాజన్న గారి హుస్సేన్ సాబ్, మహేంద్ర, చాంద్ బాషా, శేఖర్, రామ నాయుడు, మేకల మధులకు ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి పార్టీ కండువా కప్పి వైసిపిలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ రానున్న ఎన్నికల్లో మళ్ళీ ముఖ్యమంత్రిగా వైఎస్ జగన్మోహన్ రెడ్డిని, ఎమ్మెల్యేగా తనను అఖండ మెజార్టీతో గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో చెర్వుపల్లే వైసిపి నాయకులు పుల్లయ్య, సర్పంచ్ గడ్డం బాషా, నాగమద్దిలేటి, కృష్ణుడు, శివరామచంద్రుడు, మహేష్, రామయ్య తదితరులు పాల్గొన్నారు.



వైసిపి కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానిస్తున్న ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి

జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలోనే

పరీక్ష కేంద్రం ఏర్పాటు చేయాలని వినతి

ప్రజాశక్తి - పగిడ్యాల

పగిడ్యాల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో చదువుతున్న 10వ తరగతి విద్యార్థులకు అదే పాఠశాలలో పరీక్షలు రాసే విధంగా కేంద్రం ఏర్పాటు చేయాలని మాజీ జడ్పిటిసి పుల్యాల నాగిరెడ్డి, సర్పంచి పెరుమాళ్ల శేషన్న కోరారు. మంగళవారం స్థానిక ఎమ్మార్సీ భవనంలో ఎంఇఒ మురళీమోహన్ రెడ్డికి, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల హెచ్ఎం మధుసూదన్ రావులకు వినతి పత్రం సమర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడారు. గత 32 సంవత్సరాల నుంచి పగిడ్యాల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలోనే పదవ తరగతి పరీక్ష కేంద్రంగా ఉండేదన్నారు. ప్రస్తుతం మండలంలో పగిడ్యాల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలతో పాటు ముచ్చుమర్రి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, లక్ష్మాపురం అంచ సమీపాన ఉన్న డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ గురుకుల పాఠశాల కేంద్రాలను ఏర్పాటు చేశారన్నారు. ఈ సంవత్సరం కొత్తగా ఈ రెండు కేంద్రాలను ఏర్పాటు చేయడంతో దూరప్రాంతాల ఉన్న విద్యార్థులు ఇబ్బందులు ఎదుర్కొనే అవకాశం ఉందన్నారు. పగిడ్యాల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పదవ తరగతి చదివే విద్యార్థులకు అక్కడే పరీక్ష కేంద్రాల్లో పరీక్ష రాసే విధంగా ఏర్పాటు చేయాలని కోరారు. కార్యక్రమంలో విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.



ఎంఇఒకి వినతిపత్రం సమర్పిస్తున్న మాజీ జడ్పిటిసి, సర్పంచ్

టిడిపి మైనార్టీ సెల్ రాష్ట్ర కార్యదర్శిగా షేక్ ఖాజా ఫరీద్

ప్రజాశక్తి - నంద్యాల కలెక్టరేట్

తెలుగుదేశం పార్టీ మైనార్టీ సెల్ రాష్ట్ర కార్యదర్శిగా నంద్యాల పట్టణానికి చెందిన షేక్ ఖాజా ఫరీద్‌ను నియమించారు. ఈమేరకు మంగళవారం టిడిపి కార్యాలయం ప్రకటన విడుదల చేసింది. ఈ సందర్భంగా షేక్ ఖాజా ఫరీద్ మాట్లాడుతూ తనను రాష్ట్ర మైనార్టీ సెల్ కార్యదర్శిగా నియమించడం చాలా సంతోషంగా ఉందని, టిడిపి జాతీయ అధ్యక్షులు చంద్రబాబు నాయుడుకి, నారా లోకేష్ బాబుకి, అచ్చెన్నాయుడుకు ధన్యవాదాలు తెలియజేశారు. ముఖ్యంగా తనకు ఈ పదవి రావడానికి మద్దతు తెలిపిన మైనార్టీ సెల్ రాష్ట్ర అధ్యక్షులు జనాబ్ మౌలానా ముస్తాక్ అహ్మద్, నంద్యాల అభ్యర్థి ఎన్ఎండి ఫారుక్ ప్రత్యేక ధన్యవాదాలు తెలుపుతున్నానని అన్నారు. ముస్లిం మైనార్టీల సమస్యల పరిష్కారం కోసం తన వంతు కృషి చేస్తానని, రాబోయే ఎన్నికల్లో టిడిపి గెలుపే ధ్యేయంగా పని చేస్తానని తెలిపారు.



వైసిపిని మరోసారి ఆశీర్వదించాలి

- అప్పడే నిరంతరంగా సంక్షేమ ఫలాలు

- ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి, జిల్లా పరిషత్ చైర్మన్ ఎర్రబోతుల పాపిరెడ్డి

ప్రజాశక్తి - కొలిమిగుండ్ల

రానున్న ఎన్నికల్లో మళ్లీ సిఎంగా జగన్మోహన్ రెడ్డిని చేసుకుంటేనే ప్రభుత్వ సంక్షేమ ఫలాలు నిరంతరం అందుతాయని ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి, జిల్లా పరిషత్ చైర్మన్ ఎర్రబోతుల పాపిరెడ్డి అన్నారు. మంగళవారం కొలిమిగుండ్ల మండల పరిషత్ అభివృద్ధి కార్యాలయ ఆవరణంలో 2802 వేల మంది లబ్ధిదారులకు ఇంటి పట్టాల రిజిస్ట్రేషన్ పత్రాలను వారు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ రానున్న ఎన్నికల్లో ముఖ్యమంత్రిగా వైఎస్ జగన్మోహన్ రెడ్డిని, బనగానపల్లె ఎమ్మెల్యేగా తనను మరోసారి ప్రజల ఆశీర్వదించాలని కోరారు. ఈ కార్యక్రమంలో వైసిపి జిల్లా ప్రచార కార్యదర్శి సిద్ధం రెడ్డి రామ్మోహన్ రెడ్డి, మండల కన్వీనర్ అంబటి గురివిరెడ్డి, లాయర్ మహేశ్వర్ రెడ్డి, మొలక రాజారెడ్డి, కోటపాడు ఈశ్వర్ రెడ్డి, కనకాద్రిపల్లె దస్తగిరి, బెలుం హుసేని, తహశీల్దార్ సునీత బాయి, ఎంపిడిఒ సాయికృష్ణ, డిప్యూటీ తహశీల్దార్ నాగేశ్వర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు. **నందికొట్కూరు టౌన్ :** ఒక పేద కుటుంబం సొంత ఇల్లు కొనాలంటే ఎంత కష్టమో పేద కుటుంబం నుంచి వచ్చిన తనకు తెలుసని వైసిపి నందికొట్కూరు నియోజకవర్గ సమన్వయకర్త డాక్టర్ దారా సుధీర్ అన్నారు. నందికొట్కూరు మున్సిపాలిటీ పరిధిలోని జైకిసాన్ పార్క్‌లో మున్సిపల్ చైర్మన్ దాసి సుధాకర్ రెడ్డి అధ్యక్షతన, మున్సిపల్ కమిషనర్ టి.సుధాకర్ రెడ్డి ఆధ్వర్యంలో జరిగిన జగనన్న ఇళ్ల పట్టాల రిజిస్ట్రేషన్ పత్రాల పంపిణీ కార్యక్రమానికి డాక్టర్ దార సుధీర్ హాజరయ్యారు. నందికొట్కూరు మున్సిపాలిటీ పరిధిలో మొదటి విడతగా దాదాపు 2015 మంది లబ్ధిదారులకు ఇళ్ల పట్టాలను రిజిస్ట్రేషన్ చేసి అందజేశారు. కార్యక్రమంలో వైస్ చైర్మన్ ప్రశాంతి, కో-ఆప్షన్ సభ్యులు కేశవరెడ్డి శ్రీనివాసరెడ్డి, అబ్దుల్ గఫార్, మాజీ కోఆప్షన్ సభ్యులు జబ్బార్, మైనార్టీ జోనల్ ఇన్చార్జి అబుబక్కర్, జిల్లా ఎగ్జిక్యూటివ్, మెంబర్ ఉస్మాన్ బేగ్, సులోచనమ్మ, కౌన్సిలర్లు అబ్దుల్ హమీద్, చాంద్ భాష, అబ్దుల్ రావుఫ్, లాలూ ప్రసాద్, షేక్ నాయబ్, వైసిపి నాయకులు మందడి రవీంద్రారెడ్డి, రజిని కుమార్ రెడ్డి, కిరణ్ కుమార్ రెడ్డి, రమేష్, శాలిబషా, విఆర్ శ్రీను, ఆశాం, బాన్ను శీను, రమేష్, బ్రహ్మయ్య ఆచారి, సచివాలయ వీఆర్వోలు తదితరులు పాల్గొన్నారు.



రిజిస్ట్రేషన్ పత్రాలు పంపిణీ చేస్తున్న ఎమ్మెల్యే, జిల్లా పరిషత్ చైర్మన్



రిజిస్ట్రేషన్ పత్రాలు పంపిణీ చేస్తున్న ధార సుధీర్

మహారాజశ్రీ గౌరవనీయులైన ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి కోర్టు, నంద్యాల యందు

I.A.No. 886/2021 IN O.S. No. 531/2021

వల్లంకొండు దామోదరుడు. ...పిటిషనర్

వర్సెస్

షేక్ మాలిక్ బాష చనిపోయినందున వారసులు
1) షేక్ కరిముల్లా, 31 సం॥లు,
తండ్రి- లేట్ మాలిక్ బాష
2) షేక్ అబ్దుల్ హమీద్, 29 సం॥లు,
తండ్రి- లేట్ మాలిక్ బాష
ఇరువురు ఇ.నెం. 28-1046-సి1, సాయిబాబానగర్,
నంద్యాల టౌన్ & మండలం, నంద్యాల జిల్లా,
మరియు ఇతరులు. ...రెస్పాండెంట్స్

నోటీసు ప్రకటన

దావా షెడ్యూలు దాఖలా ఆస్తిపై జప్తు కోరిన పై నెంబరు పిటిషన్లో 1, 2 రెస్పాండెంట్స్ అయిన మీకు ఎన్ని సార్లు నోటీసులు జారీ చేసిననూ తీసుకొనక కాలయాపన చేసినందున ఈ పేపరు ప్రకటన ద్వారా నోటీసులు జారీ చేయడమైనది. కావున తమరికి ఏవైనా ఆక్షేపణలు ఉన్న యెడల 1-4-2024వ తేదీన పై కోర్టు వారి ఎదుట 10-00 గంటలకు హాజరై తమరి ఆక్షేపణలు తెలుపుకొనవలసినది. లేనంతట తమరి గైర్హాజరులో కోర్టు వారు తీర్పు ఇచ్చెదరు అని తెలుపు కొనడమైనది.

వాయిదా తేది : 01-04-2024

ఎ. శ్రీనివాస శర్మ,
పిటిషనర్ పరం అడ్వకేట్, నంద్యాల

మహారాజశ్రీ ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి, నంద్యాల వారి కోర్టులో

ఓ. ఎస్. నెం. 531/2021

వల్లంకొండు దామోదరుడు. ...వాది

వర్సెస్

షేక్ మాలిక్ బాష చనిపోయినందున వారసులు
1) షేక్ కరిముల్లా, 31 సం॥లు,
తండ్రి- లేట్ మాలిక్ బాష
2) షేక్ అబ్దుల్ హమీద్, 29సం॥లు,
తండ్రి- లేట్ మాలిక్ బాష ఇరువురు
ఇ.నెం. 28-1046-సి1, సాయిబాబానగర్,
నంద్యాల టౌన్ & మండలం, నంద్యాల జిల్లా.
మరియు ఇతరులు. ...ప్రతివాదులు

1, 2 ప్రతివాదులకు దావా సమన్ ప్రకటన

పై నెంబరు దావా యందు వాది షేక్ మాలిక్ బాష వ్రాయించి యిచ్చిన ప్రామిసరి నోటు మొత్తము వడ్డీతో కలిపి రాగోరి అతను చనిపోయినందున అతని వారసులైన ప్రతివాదుల పైన దావా దాఖలు చేసియుంటున్నాడు. సదరు దావాలో 1, 2 ప్రతివాదులైన మీకు సమన్లు జారీ చేసినను తీసుకొనక కాలయాపన చేసినందు వల్లను, అందు నిమిత్తం 1, 2 ప్రతివాదులైన మీ పైన పేపరు పబ్లికేషన్ ద్వారా దావా సమన్లు జారీ చేయుటకు ఇచ్చిన కోర్టు ఉత్తర్వు మేరకు 1,2 ప్రతివాదులైన మీకు ఏమైనా ఆక్షేపణలు ఉన్నయెడల పై కోర్టు వారి ఎదుట ఖుద్దున గాని, వకీలు ద్వారా గాని 1-4-2024 వ తేదీ ఉదయం 10-30 గం॥లకు హాజరై మీ ఆక్షేపణలను తెలుపుకొనవలసినది. లేనంతట పై కోర్టు వారు మీ పరోక్షమందు దావాను పరిష్కరించుదురని యిందు మూలముగా తెలియజేయడమైనది.

(కోర్టు వారి ఉత్తర్వుల మేరకు)

వాయిదా తేది : 01-04-2024

శ్రీ ఎ. శ్రీనివాస శర్మ,
వాదిపరం అడ్వకేట్, నంద్యాల.

IN THE COURT OF PRINCIPAL JUNIOR CIVIL JUDGE: NANDYAL,
O.S. 540/2020

Chillala Chandrakala @ Telugu chandrakala ...Plaintitf

Vs

1. Chillala Naga Lakshmamma
2. Chillala krishnaveni. ...Defendants

SUIT SUMMONS TO 2nd DEFENDANT

Chillala Krishnaveni, W/o. Narasimha,
Working as Software Engineer, Bangalore,
R/o. H.No.10/157, Kranthi Nagar,
Nandyal, Kurnool District

Take notice that the plaintiff has filed the above suit against you and another to declare that the plaintiff, defendants 1 and 2 are in joint possession and enjoyment of plaint schedule property being legal heirs of deceased Chillela pedda Neelakanthamaiah and for partition and Separate possession of each since registered gift deed dated 22-07-2019 is invalid and nonest and not binding on the plaintiff and the said case posted on 01-04-2024 for making your appearance. In case of default in appearing on 01-04-2024 at 10-30 A.M. before the above court, the suit will be deciding experty.

కోర్టు వారి ఉత్తర్వుల మేరకు

వాయిదా తేదీ: 01-04-2024

ఇట్లు
M. Siva Sankara Reddy,
K. Gouri Shankar,
Advocates,
Nandyal

మహారాజ శ్రీ గౌరవనీయులైన ప్రిన్సిపల్ సీనియర్ సివిల్ జడ్జి కోర్టు :: ఆళ్లగడ్డ

O.S. NO.46/2021

బొమ్మిరెడ్డి నాగిరెడ్డి. ...వాది

వర్సెస

లక్కిరెడ్డి శ్రీనివాసరెడ్డి, వయసు 35 సం.,
తండ్రి లక్కీరెడ్డి బాలనాగిరెడ్డి, R.కృష్ణాపురం గ్రామం,
ఇంటి నెంబర్.2-2-4, ఆళ్లగడ్డ మండలం,
నంద్యాల జిల్లా. (అప్పటి కర్నూలు జిల్లా). ...ప్రతివాది

ప్రతివాది కి దావా సమన్లు

పై దావా నందు వాది, ప్రతివాది పై దావా దాఖలు చేసి ఉండి. ప్రతివాది అయిన మీకు కోర్టు ద్వారా పోస్టు ద్వారా ఎన్నిసార్లు దావా సమన్లు పంపించినను మీరు ఉద్దేశపూర్వకంగా తీసుకోనందున కోర్టు వారి ఉత్తర్వుల మేరకు తేదీ: 15-3-2024 న ఉదయం. 10.30 గంటలకు మీరు గానీ మీ తరఫు వకీలు గాని హాజరై మీ ఆక్షేపణలు తెలుపుకొనవలెను. మీరు హాజరుకాని పక్షంలో మీ పరోక్షంగా తీర్మానించబడునని మీకు తెలియజేయడమైనది

కోర్టు వారి ఉత్తర్వుల మేరకు

వాయిదా తేదీ. 15-03-2024

ఇట్లు
S.N.రాజేశ్వర రెడ్డి ,
వాదిపరం అడ్వకేట్స్, నంద్యాల.